
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 17, డిసెంబర్ 2024
16 పేజీలు



## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



16లో...

**కలెక్టర్ హనుమంతు రావు**

భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త: మెనూ ప్రకారం, నాణ్యత ప్రమాణాలను పాటించని అధికారులకు చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# అద్దె భవనాల్లోనే కొనసాగింపులు

# ఇంకెన్నాళ్లో




2 లో..

## చిన్నారులకు తప్పనితిప్పలు

భువనగిరి, ప్రభాతవార్త : ఇరుకు గదులు, అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో ఐసీడీఎస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఒక వైపు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించాలని కోట్లాది రూపాయలను వెచ్చించి పౌష్టికాహారాన్ని అందిస్తుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి ఇరుకు గదులు కలిగిన అద్దె భవనాల్లో కొన్ని ఐసీడీఎస్ కేంద్రాలు కొనసాగుతుంది. దీంతో సదరు పాఠశాలలో విద్యాభ్యాసం చేసే చిన్నారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ఈ ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం విలువైన పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, డిసెంబర్16: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై ఆమె సమీక్షించారు.



2లో

## జిల్లాస్థాయి సైన్స్ ఫేయిర్ ఏర్పాట్లు

ప్రభాతవార్త, (నడిగూడెం) సూర్యాపేట : కోదాడ కేంద్రంగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి మరింత అవగాహన పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించటము సర్వసాధారణం. రెండు సంవత్సరాల తర్వాత సైన్స్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నారు. 2019లో నిర్వహించారు.

2 లో..

- 19, 20 తేదీల్లో సైన్స్ ఫెయిర్
- 84 ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన
- ప్రతి పాఠశాల నుంచి రెండు ప్రయోగాల ఏర్పాటుకు అవకాశం









# అద్దె భవనాల్లోనే కొనసాగింపులు ఇంకెన్నాళ్లో

మొదటి పేజీ తరువాయి..

ఇంతటి కీలకంగా మారిన ఐసీడీఎస్ కేంద్రాలకు యేండ్ల తరబడి నుంచి పక్కా భవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాలు కలిగిన ఇరుకు గదులతో పాటు అద్దెభవనాల్లో నిత్యం సమస్యల సుడిగుండం నడుమ ఐసీడీఎస్ కేంద్రాల నిర్వాహకులు విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేని తరగతి గదుల్లో మరికొన్ని కేంద్రాలను కొనసాగిస్తున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 కేంద్రాలు ఉండగా ... వాటిలో కేవలం 234 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. అందులో 244 కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మరో 423 కేంద్రాలు ఉచిత భవనాల్లో కొనసాగుతున్నట్లు ఆ శాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా సదరు కేంద్రాల నిర్వాహకులు సెంటర్లను నిర్వహించడానికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. వాస్తవంగా జిల్లా పరిధిలో ఆలేరు, భువనగిరి, మోత్కూరు, రామన్నపేటలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కేంద్రాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఆలేరు ప్రాజెక్టు పరిధిలో 219, భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267, మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో 136, రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 ఐసీడీఎస్ కేంద్రాలను నిర్వహిస్తూ అనుబంధ పౌష్టికాహారం అందిస్తున్నారు. దశాబ్దాలు గడిచిపోతున్నా ఐసీడీఎస్




కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే కేంద్రాలను నిర్వహిస్తున్న వట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మౌళిక సదుపాయాలు లేకుండా అరకొర సౌకర్యాల నడుమ అద్దె భవనాలు కొనసాగుతున్నా ఐసీడీఎస్ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

ఆ తర్వాత కోవిడ్ కారణంగా రెండేళ్ల పాటు బ్రేక్ పడింది. 2022లో జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో నిర్వహించారు. ఈనెల 19, 20 తేదీలలో కోదాడలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి పాఠశాల నుండి భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి రెండు ప్రయోగాలను తీసుకొచ్చేలా అవకాశం కల్పించారు. కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు సైన్స్ ఫెయిర్ నిర్వహణకు 24 రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కమిటీకి బాధ్యతలను అప్పగించి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో జూనియర్ విభాగంలో 6, 7,8 తరగతుల విద్యార్థులు, సీనియర్ విభాగంలో 9, 10 తరగతిలో విద్యార్థులు పాల్గొననున్నారు. సుమారు 200 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొంటారని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు కూడా ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారు. ఈ సంవత్సరం సైన్స్ ఫెయిర్ లో సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతిక రంగం అనే ప్రధాన అంశంపై విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ఆహారము ఆరోగ్యం పరిశుభ్రత రవాణా సమాచారం సేంద్రియ వ్యవసాయ పద్ధతులు విపత్తుల నిర్వహణ గణిత నమూనాలు వ్యర్థాల నిర్వహణ వనరుల నిర్వహణ అనే అంశాలు ఇమిడి ఉంటాయి. వీటితోపాటు నూతన ఆవిష్కరణలు కూడా విద్యార్థులు తీసుకువచ్చేందుకు అవకాశం ఇచ్చారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు బి.ఎడ్ విద్యార్థులు కూడా బోధన అభ్యసన సామాగ్రిని సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించవచ్చు. 202324 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయికి జిల్లా సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కు ఎంపికైన 84 ప్రాజెక్టులను ప్రదర్శనకు తీసుకురావాలని అధికారులు సూచించారు. అదేవిధంగా ప్రతి పాఠశాల నుంచి రెండు ప్రాజెక్టులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. మండల విద్యాశాఖ అధికారుల ద్వారా సమాచారము పంపారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేసే పని లో నిమగ్నమయ్యారు. సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు సలహాలు అందజేస్తూ ప్రాజెక్టులను చేయిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ తదితర పాఠశాలల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొని ప్రతిభను చాటుకునేందుకు కృషి చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను తయారు చేసే పనిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై ఆమె సమీక్షించారు. రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ , వ్యవసాయ తదితర శాఖల వద్ద ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని, ఈ శాఖల అధికారులు ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ముఖ్యంగా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా ఉండాలని అన్నారు. వచ్చే వారం నాటికి అన్ని శాఖలు సాధ్యమైనంత ఎక్కువ ఫిర్యాదులను పరిష్కరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి ఆర్డీవోలు, తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తీసుకోవాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోకూడదని ఆమె కోరారు. కాగా ఈ సోమవారం (50) మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు



# ప్రజావాణికి 79 దరఖాస్తులు

## ప్రజావాణిలో దరఖాస్తులు వెంటనే పరిష్కారం కావాలి

## ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**ప్రభాతవార్త, సూర్యాపేట :** సిఎం ప్రజావాణి, ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 79 ఫిర్యాదులు అందాయి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా తాసిల్దార్ లకు భూములకు సంబంధించిన 22 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలాధికారులు మండలాలలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుదారుడి దరఖాస్తు పరిష్కరించ లేకపోతే దానికి గల కారణాలను వెంటనే దరఖాస్తుదారునికి తెలియజేయాలని, వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను తప్పక పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే సమిష్టిగా అధికారులందరూ కృషిచేసి విజయవంతం చేసినందుకు కలెక్టర్ స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు వెంటనే స్పందించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కూడా సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి వి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ ఎల్ కిషన్, డియమైన హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డి టి డి ఓ శంకర్, డిడబ్ల్యుఓ నరసింహారావు, డీఏవో భాస్కర్ రెడ్డి, డి ఎం డబ్ల్యు ఓ జగదీష్ రెడ్డి ఎసిడి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత బిసి అభివృద్ధి అధికారి అనసూయ ఎల్ డి ఎం బాపూజీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.



ఈనెల 17న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము చొరవ చూపాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలను పెంచాలని, చలికాలంలో వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలని కోరారు. నెలవారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వము స్పందించలేదని ఇప్పటికైనా కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీమట నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ వందిటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వాములకు అన్నదానం

అనంతగిరి డిసెంబర్ 16 ప్రభాత వార్త :



మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో శ్రీ హర హర పుత్ర అయ్యప్పస్వామి సన్నిధిలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాములు మండల దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై యాత్రకు వెళుతున్న సందర్భంగా అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు,స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు రక్త పరీక్ష...

నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 16



నందికొండ మున్సిపాలి పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలోరాష్ట్రీయ బాల స్వస్థ బృందం ఆర్ బి ఎస్ కే మొబైల్ టీమ్ సోమవారం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామానుజం సమక్షంలో డాక్టర్ రజిత , విద్యార్థులకు హిమో గ్లోబిన్ శాతం,ఆరోగ్య సంబంధమైన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకన్న డా. రజిత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో చురుకుగా వుంటారని అన్నారు. విద్యార్థులు పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. హిమోగ్లోబిన్ శాతము తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్,పోలిక్ యాసిడ్ మందులు అందజేశారు. రక్తం 4 శాతం కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులకు నాని వాళ్ళ గరిట పరీక్షలు నిర్వహించి రక్తం ఎక్కించడం జరుగుతుందని, ఈ పరీక్షలు8 నుండి 18 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఫార్మసిస్ట్ ఎం సునీత, స్టాఫ్ నర్స్ జె.లలిత ,హెచ్ ఎస్ రజని ఉపాధ్యాయులు బుచ్చిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ జెండా ట్రైల్ రన్ విజయవంతం


నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో గల దక్కన్ ఆర్కియాలజికల్ రీసెర్చ్ అండ్ కల్చరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం 112 అడుగుల జాతీయ జెండా ట్రైల్ రన్ విజయవంతమైనట్లు డాక్టి సంస్థ చైర్మన్ కుర్రా జితేంద్రబాబు తెలిపారు. పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేయటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. జనవరిలో జరిగే జాతీయ జెండా ఆవిష్కరణకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అంకితం చేయనున్నట్లు డాక్టి ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ హిమబిందు తెలిపారు. నడిగూడెం కోటలో పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపకల్పన చేశారు.ఈ క్రమంలో నడిగూడెం కోటకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలోలక్ష్మీతులసమ్మ, సామినేని రమేష్, వంశీ, ప్రసాద్, జలీల తదితరులు పాల్గొన్నారు.

# యాట వెంకటేశ్వర్లు మరణం సంఘానికి తీరని లోటు

..హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 16:




యాట వెంకటేశ్వర్లు మరణం ముదిరాజ్ సంఘానికి తీరని లోటని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ అన్నారు. పెద్దవూర మండలం ఉపాధి హామీ పథకం ఏపీవో కీ!!శే యాట వెంకటేశ్వర్లు ముదిరాజ్ దశదినకర్మ కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ వెంకటేశ్వర్లు మరణం ముదిరాజ్ సంఘానికి వారి సేవలు తీరని లోటు అని వారి కుటుంబానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఎఎస్ఐ దుగ్యాల రాములు ముదిరాజ్, టౌన్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు తుటిపల్లి ఏడుకొండల్, ముదిరాజ్ తెలంగాణ ఉద్యమ కారుడు ఇండ్ల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ గున్ రెడ్డి నారాయణ రెడ్డి, గున్ రెడ్డి మట్టా రెడ్డి లను పరామర్శ

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 16ప్రభాతవార్త:** పిఏపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గున్ రెడ్డి నారాయణ రెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి ఇటీవల మరణించడం తో,ఇటీవల అనారోగ్యానికి గురైన గున్ రెడ్డి మట్టా రెడ్డి లను సోమవారం పోల్కంపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి,రేటినేని ముత్యాపు రావు,మునగాల అంజి రెడ్డి,మద సుధాకర్ గౌడ్,వంగల కృష్ణా రెడ్డి,అర్వపల్లి నర్సింహ, బొడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి, రమావత్ దామోదర్, కర్నాటి రవి,రాజు, తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# వరకట్న వేధింపుల కేసులో జైలు శిక్ష ,జరిమానా

భర్తకు 2 సంవత్సరాల 8 నెలల జైలు,అత్తకు 1 సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా

జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 16** వరకట్న వేధింపుల కేసులో ఫ్యామిలీ కోర్టు కమ్ థర్డ్ తీదీర జడ్జి నిందితులు భర్తకు రెండు సంవత్సరాల ఎనిమిది నెలలు మరియు అత్తకు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా విధించినట్లు జిల్లా యస్.పి తెలిపారు. బాధితు రాలు నకిరేకల్ పట్టణానికి చెందిన ఏలే భావాని, నల్లగొండ పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన ఏలే హరీష్ తో 2017 లో వివాహం చేసుకోగా వివాహ సమయంలో పెద్దల సమక్షంలో కొంత కట్నం ఇవ్వగా అనంతరం కొన్ని రోజుల తర్వాత నిందితుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి అదనపు కట్నం కొరకు మానసికంగా శారీరకంగా వేదించగా నకిరేకల్ పోలీస్ స్టేషన్ నందు డ్రి.వ్రి.63/2020 శీది వ్రి.259/2021 గ/శీ 498 (తి) 324,313 ఃశిది సెక్షన్ 3 4 ౖ దీశి త్తి ప్రకారం నిందితుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:వి. బాలగోపాల్ సిఐ ఛార్జ్ షీట్ కోర్ట్ కి అందజేయగా నేడు ఫ్యామిలీ కోర్టు కమ్ 3్వ తీదీర జడ్జి దుర్గాప్రసాద్ నిందితుడు భర్తకి (2) సంవత్సరాల 8 నెలల జైలు 5000 రూపాయల జరిమానా, అత్తకు 1 జైలు శిక్ష సంవత్సరం 5000 రూపాయలు విధించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి సాక్షాలను కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వి. బాలగోపాల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,తిశి జవహర్ లాల్, ప్రస్తుత శీబీవీ: రాజశేఖర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కోర్ట్ కానిస్టేబుల్ సుధాకర్, కోర్టు లైనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి నరేందర్, కానిస్టేబుల్ మల్లికార్జున్ ను జిల్లా యస్.పి అభినందిచారు.

# నాగార్జునసాగర్ ఆయుకట్టు చివరి భూముల వరకు నీరు అందే విధంగా వాడుకోవాలి

..... నాగార్జునసాగర్ ఇరిగేషన్ ఎస్. ఈ.శ్రీధర్ రావు..



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 16** నాగార్జునసాగర్ డ్యాం పరిధిలో ఎడమ కాలువకు ఈనెల 15వ తేదీ నుండి ఆన్ ఆఫ్ పద్ధతి ద్వారా నీటి విడుదల చేస్తున్నామని , రవి సీజన్ ఆయకట్టుకు షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల దఫల వారీగా ఉంటుందని , కావున ఆయు కట్టు రైతులు ఈ రబీ సీజన్లో ఆరుతడి పంటలు వేసుకోవాలని , నీటిని వృధా చేయకుండగా పొదుపుగా వాడుకోవాలని మరియు ఆయకట్టు చివరి భూముల వరకు నీరు అందే విధంగా వాడుకోవాలని కోరారు. డిసెంబర్ నెల 15 వ తేదీ నుండి ఏప్రిల్ 23 వ తేదీ వరకు ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని నాగార్జునసాగర్ ఇరిగేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీధర్ రావు తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ములుగు డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు

**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య అన్శాఖ కార్యాలయంలో జాతీయ టిబి నియంత్రణ ప్రోగ్రాం మీద సమీక్ష సమావేశాన్ని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు నిర్వ హించారు. నిర్దిష్టమైన కార్యా చరణ ప్రణాళికలను తయారు చేసి, అవి ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తెలియ జేసి, ప్రణాళికల అను గుణంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిరంతరము టీబి నిర్ధారణ పరీక్షలు చేసి, టీబి వ్యాధిగ్రస్తుల నమోదు సంఖ్యను పెంచాలని, టిబి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ ను, టీబీ సిబ్బందిని కోరారు. మరియు టిబి కేసులకు నిర్ణీత సమయంలో టీబీ మందులను సరఫరా చేసి టిబి వ్యాప్తిని అరికట్టాలని, టీబీ కేసులను పోర్టల్ నమోదు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. .శ్రీకాంత్ , జిల్లా టీబి నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ ఏ. ఎం. ఓ. దుర్గారావు, డిపిసి ఎం . పుల్లూరు సమ్మయ్య ఎస్ టి ఎస్ రాజు చంద్రమోళి రవి పరుశురాం సాంబయ్య ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# మాదిగల మహాగర్జన విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు

**అనంతగిరి డిసెంబర్ 16 ప్రభాత వార్త:** హైద్రాబాద్ నగరంలో జనవరి 19వ తారీకున జరగబోయే మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల చైతన్య బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ పదవులతో సహా ఉపాధి అవకాశాలను మాదిగలకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆది నుండి మాదిగలు వెనుకబాటుకు గురవుతూనే ఉన్నారని, వారిని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. అనాది నుండి మాదిగలు అణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆధునిక కాలంలో అనేక రంగాలలో టెక్నాలజీలో అభివృద్ధి చెందు తున్నప్పటికీ రాష్ట్రం మాదిగలకు పరిశ్రమలలో సంక్షేమ పథకాలలో అనేక వివక్షత జరుగుతుందన్నారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ గుర్తించింది మా జనాభా ఎంతో మా వాటా అంతే ఉండాలని ప్రభుత్వంపై తిరుగుబాటుకు వెనకాడబోమని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో నూటికి 90 శాతం మంది మాదిగలు లేని పల్లెలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం మాదిగలు ఉన్నప్పటికీ ఏడు శాతం సింగిల్ క్యాస్ట్ గా ఉన్నోళ్ళకి ఏడు పదవులు లభిస్తున్నాయని, 12 శాతం మాదిగలు తెలంగాణలో ఉన్నప్పటికీ ఒక్క మంత్రి పదవిని ఇవ్వడం వివక్షేమన్నారు. జనాభా ప్రాతిపదికన మంత్రి



పదవులు నామినేటెడ్ పదవులు కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రముఖులు కవులు కళాకారులకు మాదిగలకు సగభాగం కేటాయించాలన్నారు. మాదిగలను గుర్తించి వారికి 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వర్తింప జేయాలని, ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చిందని వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మెనో పెస్టో లో ప్రకటించిన విధంగా జనవరి నుండి సన్నబియ్యాన్ని ఇచ్చి వారి ఆకలిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి స్వామి, జిల్లా నాయకులు కొండ్రు అనిల్ కుమార్, పున్నారావు అంబేద్కర్ పున్నయ్య, నాగేశ్వరావు, మండల అధ్యక్షులు కే నరహరి, కాశి, చింత రాము, మహేష్, పండు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

*నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.*



మారుతున్న కాలానికిఅనుగుణంగా ప్రతి రైతుప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య కోరారు. సోమవారం నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, నారాయణ పురం, సిరిపురం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో ఆయన రైతులతో మాట్లాడారు. రోజు రోజుకు వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియేగం పెరుగుతుందని దీంతో మనుషులకు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ తో పాటు అనేక రకాల జబ్బులు సోకుతున్నాయాన్నారు. భవిష్యత్లో మానవుల మనుగడ కారువుతుందన్నారు. కాబట్టి ఇప్పటి నుండే ప్రతి రైతు ఎలాంటి రసాయన మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. నేలసారం పెరగాలంటే పచ్చిర్త పంటలతో పాటు పశువుల పెంట, జీవామృతం, ఘన జీవామృతం వాడాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. పంటపై ఆశించే చీడ, పీడల నివారణకు ఇంటి వద్దనే సహజ సిద్ధంగా ద్రావణాలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కరించాలి

*మునగాల డిసెంబర్ 16 ప్రభాతవార్త*


తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో డిసెంబర్ 17న జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎల్ నాగార్జున వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతి సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని . జీవో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాలను రద్దు చేయాలని కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని కోరారు. కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. బకాయి వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం పై చర్యలు తీసుకోవాలని . ప్రభుత్వం స్పందించి



తక్షణమే గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలతో పాటు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని తెలియజేసినారు. డిసెంబర్ 17న జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ధనుర్మాస వేడుకలు ప్రారంభం

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.** మండలంలోని పలు ఆలయాల్లో సోమవారము ధనుర్మాస వేడుకలు ప్రారంబమయ్యాయి. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. గోదాదేవికి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ఆలయ అర్చకులు చక్రధరాచార్యులు, వరదా చార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీను, పసుపులేటి రాంబాయమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.** తెలంగాణ ప్రభుత్వం ప్రజల హక్కులను ముందస్తు అరెస్టులతో కాలరాస్తూ భంగం కలిగిస్తుందని మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పెండింగ్ బిల్లుల సాధనకై చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచులను నడిగూడెం పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని బిల్లుల చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వారిని అరెస్టు చేయడం శోచనీయమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, వీర గోవిందు, ఉపేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.






# సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

*కోదాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*



కోదాడ మాజీ సర్పంచ్ చిట్టబత్తిని సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. సోమవారం సుబ్బరామయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోదాడ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి నాయకులు వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కుటుంబ సభ్యులు వరప్రసాద్, నరసింహారావు, శివరామయ్య, తొండపు సతీష్, బాగ్దాద్, డేగ శ్రీధర్, రాయపూడి వెంకట నారాయణ, ఉప్పుగండ్ల శ్రీను, చంద్రశేఖర్, పతంగి శ్రీను, పాలూరి సత్య నారాయణ, కేశవులు, బషీర్, జానకి రామయ్య, చింతల పాటి శీనివాసరావు, హబీబ్, సుబ్బారావు, సైదానాయక్, ఆదమ్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు పంటల సస్యరక్షణ పై వీడియో కాన్ఫరెన్స్

*మునగాల డిసెంబర్ 16 ప్రభాతవార్త*

నేడు పంటల సస్యరక్షణ విధానంపై శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ జరుగుతున్నట్లు ఏవో బుంగ. రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల రైతు వేదికలో ప్రతి మంగళవారం రైతులు వ్యవసాయంలో చేపట్టవలసిన మెలకువల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ విధానాలపై తెలుసుకునేందుకు ఉత్సాహవంతమైన రైతులు రైతు వేదికలు హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల ద్వారా కొత్త విధానాలు వ్యవసాయంలో పాటించవలసిన జాగ్రత్తలు పంటపై పిచికారి విధానం రైతుల యొక్క సమస్యల పరిష్కారం దొరుకుతున్నట్లు చెప్పారు. ప్రతి రైతు ఈ వీడియో కాన్ఫరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రమ్య తేజ నాగు భవాని తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

### మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి డిసెంబర్ 16 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామంలో పార్టీకి చెందిన పల్లె చుక్కవయ్య



ఇటీవల కాలుకు చికిత్స జరిగిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాయకుల యోగక్షేమాలు తెలుసుకోవడం పార్టీ నాయకునిగా తన ప్రథమ కర్తవ్యమని అన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో అన్న విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వేదాంతర ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :* జనగామ జిల్లాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసన కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సోమవారం ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని సెయింట్ మేరీస్ గ్రూప్-2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓ.ఎం.ఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అదేవిధంగా పరీక్ష ముగిసేంతవరకు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించి నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అని గమనించారు. గ్రూప్-2 పరీక్షకుమొత్తం 5470మంది అభ్యర్థులకు గాను సోమవారం జరిగిన ఉదయం పరీక్షకు 2893మంది హాజరు కాగా, 2577 గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 2891మంది హాజరు కాగా 2579 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న జనగామ బస్‌కండక్టర్ రజిత

**- రూ.1.50లక్షలు బ్యాగ్ అందచేత**

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



ఓ ప్రయాణీకుడు తాను ప్రయాణిస్తున్న బస్సులో డబ్బుతోకూడిన బ్యాగ్‌ను మరిచిపోవడంతో బస్‌కండక్టర్ నిజాయితీగా సదరు ప్రయాణీకుడికి అప్పగించిన సంఘటన సోమవారం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ కండక్టర్ ఎం.రజిత సోమవారం టీఎస్ 27 టి.4209 నంబరుగల బస్సు జనగామ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లుచుండగా బీబీనగర్‌కు చెందిన భూక్యరాజేష్ అనే ప్రయాణీకుడు బస్‌లో తన బ్యాగ్‌ను మరిచిపోయి ఉప్పల్‌లో దిగిపోయాడు. కొద్దిసేపటి తరువాత అతను తన టికెట్‌పై గల కండక్టర్ స్టాఫ్‌నంబర్‌తో ఆమె పోన్ నంబర్ తెలుసుకొని ఫోన్‌చేయగా సదరు కండక్టర్ రజిత బస్‌లోప రిశీలించి బ్యాగ్ బస్సులోనే ఉందని ప్రయాణీకుడికి తెలియచేయడమే గాక, ప్రయాణీకుడు రాజేష్‌కు జెబీఎస్‌కు వెళ్లి బస్‌స్టేషన్ మేనేజర్‌తోపాటు పోలీసుల సమక్షంలో రూ.1.50లక్షలతో ఉన్న బ్యాగ్‌ను అందచేశారు. దీంతో ప్రయాణీకుడు రాజేష్ ఆర్‌టీసీ సిబ్బంది నిజాయితీకి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసంఘటనపట్ల జనగామ డిపో మేనేజర్ సదరు కండక్టర్ ఎం.రజితను అభినందించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహారదీక్షకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య సంఘీభావం

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లాకలెక్టరేట్ ముందు ఏడవ రోజు సమగ్ర శిక్ష అబియాన్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేష్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న దీక్షకు సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్‌ఎస్‌నాయకుల హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐకమత్యంగా నిరసన చేస్తున్నారని, రాష్ట్రంలో ఇరవై వేల ఉద్యోగుల జీవితాలతో రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని, చాలీచాలని వేతనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు గడుపుతున్నారని, హైదరాబాద్‌కు వెళ్లి కేటీఆర్‌ను కలిసి అసెంబ్లీ సమావేశాలలో చర్చకు తీసుకుని వస్తామని తెలిపారు. ఇక రేవంత్‌రెడ్డి పరిస్థితి దున్నపోతుమీద నీళ్లుపోసిన చందంగా ఉందని విమర్శించారు. గురుకుల పాఠశాలలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని బీఆర్‌ఎస్‌వ ఆర్టీ మీ వెంబడి ఉంటుందన్నారు. ఏం సాధించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీకూడా నెరవేరలేదని, ప్రజాసమస్యలపై మాట్లాడే బీఆర్‌ఎస్ నాయకులు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిర్బంధాలు, దౌర్జన్యాలతో కాలం వెళ్లదీస్తున్నారని, అసెంబ్లీ సమావేశంలో మీ సమస్యతీసుకుని పోవాలని కేటీఆర్‌కు తెలియచేస్తానని, మీ సమస్యల సాధనకోసం బీఆర్‌ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, బీఆర్‌ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## జీపీసిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

*జనగామ, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జీపీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించా లని డిమాండ్‌చేస్తూ జనగామ జిల్లా సీఐటీయు నాయకులు, జీపీ సిబ్బంది జనగామ కలెక్టరేట్‌లో డీపీవోకు సోమవారం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, కనీసం వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, జీవో నెం.60ప్రకారం పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.16,500, కారోబార్ బిల్‌కలెక్టర్‌లకు రూ.19,500లు ఇవ్వాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.2,2500 చెల్లించాలని, కారోబార్‌లకు బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, జీవో నెం.51ను సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ఎమ్మెల్యే కడియం లక్ష్యం

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



నియోజకవర్గంలోని ప్రతీఎకరాకు సాగునీరు అందించడమే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి లక్ష్యంఅని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరజోడు రాంబాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం ప్రతిపంటకు ప్రతిగుంటకు సాగునీరు అందేవిధంగా లింగాలగణపురం, రఘునాథపల్లి మండలంలో రైతులకు దేవాదుల నీటిని అందించే పంటకాలువలను గండి పూడ్చుట, చెట్లపొదలను తొలగించుట, పూడికతీసి కాలువను శుభ్రపరుచుట జరుగుతున్న కార్యక్రమాన్ని రఘునాథపల్లి మండల నాయకులతో కలిసి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు సందర్శించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రఘునాథపల్లి మండల పరిధిలోని జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్, దాసన్నగూడెం, మాదారం గ్రామాలవరకు ఉన్న కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి. జిల్లానాయకులు మేకలనరేందర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోనాసి క్రాంతికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ బాషుమియా. బందకుమార్, పీఏసీఎస్ చైర్మన్ బీమలపాటి రవీందర్, డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్, నాయకులు చెంచు రమేష్. గాదె మహేందర్ రెడ్డి, నీలఆగయ్య, మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, నామాలబుచ్చయ్య, జీడికంటి రాజకుమార్, జిల్లాయువజన నాయకులు లోనే శ్రావణ్. వడ్లకొండ శివప్రసాద్. తాటికొండ వెంకటేష్ యాదవ్, రంగురాజు, బొమ్మెన భరత్, రొయ్యల భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 40క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



మండలంలోని నిడిగొండ గ్రామ శివారు కుర్మగూడెం సమీపంలో టాటావాహనం ద్వారా తరలిస్తున్న రూ.1.04 లక్షల విలువైన 40క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గొల్లగూడెం మధిరకుంటతండాకు చెందిన టాటా వాహనం డ్రైవర్ ధరావత్ హరికిరణ్ ను అదుపులోకి తీసుకుని రేషన్ బియ్యంలోడుతో ఉన్న టాటా వాహనంను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యం కొనుగోలు చేసి వాహనంలో తీసుకెళ్లమని చెప్పిన భూక్య అంజనేయులు పరారీలో ఉన్నాడు. బియ్యంను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు వీరయ్య, సురేష్ రేషన్ బియ్యంలోడుతో ఉన్న వాహనంను పోలీస్ స్టేషన్కు తరలించగా, ఎస్ఐ నరేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైల్వేక్వార్టర్స్‌లో సోమవారం కొయ్యడ నాగరాజు గృహంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో వేదమంత్రాల మధ్య పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కొయ్యడ మల్లేష్, కన్నెస్వాములు, గురుస్వాములు కూరెళ్ళ వేదకుమార్, పుల్లూరి నరసింహులు, కుమార్, నోముల జనార్ధన్, మినుకూరు వెంకటేశ్వర్లు, పేర్ని నర్సింగరావు, పేర్నిలెనిన్, కేమిడీ వీరస్వామి, బడికె రమేష్, చింతకింది సిద్దులు, సప్తగిరి స్వామి, నరేష్‌తోపాటుగా బాంజీపేట, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన స్వాములు ఈ పూజలో పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలి

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*

ఈనెల 20న హన్మకొండ వడ్డెపల్లి లోని పల్లెరవీందర్‌రెడ్డి భవన్‌లో జరిగే మాదిగ విద్యార్థుల ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలని కోరుతూ జనగామ పట్టణంలోని చౌరస్తాలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించగా కరపత్రాలను ఆవిష్కరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

*మల్యాల, ప్రభాతవార్త*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు మొదలయ్యాయి, ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లోని ఉప ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో ఆలయ స్థాన ఆచారి ఆధ్వర్యంలో అర్చకులు ధనుర్మాస ఉత్సవాల లో భాగంగా శ్రీ స్వామివార్లకు ప్రత్యేక అలం కరణ జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈఓ అంజయ్య పరీక్షకులు హరిహరనాథ్ చంద్రశేఖర్ తోపాటు అర్చకులు పాల్గొన్నారు,

# జిల్లా క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరిచి జిల్లాకు పేరు తీసుకు రావాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 16** సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 16 నుండి 21 వరకు నిర్వహించ నున్న సీఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభ సూచకంగా క్రీడా పథకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అందువల్ల క్రీడాకారులు వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 100వ వసంతాలు ఘనంగా నిర్వహించాలి

...ఉజ్జిని యాదగిరిరావు



**చింతపల్లి,డిసెంబర్16,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నూరవ వసంతోత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పికే మల్లేపల్లి గ్రామంలో గ్రామశాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన అనేక ఉధ్యమాలు నిర్వహిస్తుందన్నారు.100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు నల్లగొండ జిల్లా నలు మూలల నుండి కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, మహిళలు ,విద్యార్థులు వేల సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, అంజల్‌రావు, బుచ్చయ్య,శేఖరాచారి, లక్ష్మయ్య,జంగయ్యపాల్గొన్నారు.

# అభివృద్ధికి దూరంగా శాంతినగర్ గ్రామం

**..ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** ఐటీడీఏ ఏర్పడి అర్థ శతాబ్దానికి అడుగు దూరంలో ఉన్నా ఇంకా ఎన్నో గిరిజన గూడేలల్లో మౌలిక వసతుల కల్పనకు అడుగులు పడలేదు. తరాలు మారిన తమ తలరాతలు మారడం లేదనే గిరిజనుల ఆర్తనాదాలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న శాంతినగర్ గిరిజన గూడెంలో ఉన్న సమస్యలను ఐటిడిఏ పి ఓ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ఓత్సాహిక సామాజిక కార్యకర్త తిప్పనపల్లి రాంబాబు ముందడుగు వేశాడు. గత 20 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్న ఎంపీపీ ఎస్ పాఠశాల, ఆరోగ్య కేంద్రం, విద్యుత్, ప్రధాన రహదారి కానుసంధారమైన కల్వర్టులు లేక ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని పిఓ చిత్ర మిశ్రా కి వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు.

# విద్యుత్‌ను పొదుపు చేద్దాం

..మర్రు పాండురంగారావు

*చింతపల్లి,డిసెంబర్16,ప్రభాతవార్త:*

విద్యుత్‌ను వృధా చేయవద్దు ..ఆదా చేద్దామని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్ల మేనేజర్ మర్రు పాండురంగారావు అన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ,ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కోరారు.మనం విద్యుత్‌ను వృధా చేస్తే




భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చినవారమవుతామన్నారు.ఇంధన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరికి ఇంధన పొదుపుపై అవగాహన అవసరమన్నారు. సంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి వాడకం ద్వారా 60 శాతానికి పైగా విద్యుత్ ఆదా చేయవచ్చని పిలుపు నిచ్చారు. ఇంధన పొదుపువల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చని అన్నారు.ఎలక్ట్రిసిటీ ,బొగ్గు,డీజిల్,పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలని ఆయన సూచించారు. అదేవిదంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం,మహిళా బృందాలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత–నూతన సాంకేతిక విజ్ఞానంపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామని అన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# గ్రూప్2 పరీక్ష కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిలా కలెకర్ దివాకర టి.ఎస్.

*ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*



ములుగు మండలం జీవంతరావు పల్లి లోని తెలంగాణ మాడల్ స్కూల్ కాలేజ్ లో గల పరీక్ష కేంద్రంలోని గ్రూప్2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఉన్నారు.




# త్యాగాలతో పునీతమైన భారత కమ్యూనిస్టు పార్టీ

*మర్రిగూడ,డిసెంబర్16,ప్రభాతవార్త:*



భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 26న 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం ఖుదాబక్షపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు.డిసెంబర్ 30వ తేదీన విప్లవాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని, ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో 100 వసంతాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,గ్రామశాఖ కార్యదర్శి పొట్ట యాదగిరి,సహాయ కార్యదర్శి మేతరి యాదయ్య,సీనియర్ నాయకులు పున్నం లక్ష్మయ్య,ఏఐఎస్ఎఫ్ ,ఏవైఎఫ్ నాయకులు ఇస్కిళ్ల మహేందర్,పొట్ట అశోక్,అయితగోని కృష్ణయ్య,గోగు శేఖర్,యాట గిరి,పొట్ట గణేష్,బూడిద వినోద్,గోల్కొండ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

...మేజర్ గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న

*మునుగోడు,డిసెంబర్16,ప్రభాతవార్త:*



మునుగోడుఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రికి మంత్రి పదవి ఇవ్వాలని మునుగోడు మేజర్ గ్రామ మాజీ సర్పంచ్,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మిర్యాల వెంకన్న సోమవారం ఒక ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.టిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక పాలన చేసి అవినీతిని ఎండగడతూ అహర్నిశలు పోరాడి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని గద్దె దింపడంలో రాజగోపాల్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించకపోతే తీవ్ర అన్యాయం జరిగినట్లేనని తెలిపారు.నల్లగొండ జిల్లాలో 11 స్థానాలు గెలుపునకు కృషి చేసి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడంలో రాజగోపాల్‌రెడ్డి శ్రమ ఎక్కువగా ఉందని అన్నారు.మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతూ ప్రతి గ్రామంలో కష్టసుఖాలు తెలుసుకుంటున్నారన్నారు.అదేవిదంగా ప్రభుత్వ అధికారుల తీరును వివిద శాఖల పని తీరులను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడంలో ముందు నిలబడ్డారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజగోపాల్‌రెడ్డి శ్రమను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

# గామా ఫౌండేషన్ చేయూత

*చొప్పదండి ప్రభాతవార్త*

గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గామ ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పౌలు చొప్పదండి మాజీ ఎంపీపీ కృష్ణ హరి ఆధ్వర్యంలో ఆహార భద్రత లో భాగంగా చొప్పదండిలో ఈరోజు 30 కుటుంబాలకు ఆహార భద్రత కింద నిత్యవసరకుల పంపిణీ ,జీవన భృతి కింద 20 కుటుంబాలకు వెయ్యి రూపాయల అందజేశారు

# స్వామి ఆంజనేయ ....
# నార్కట్‌పల్లిలో స్వాముల పరిస్థితి ఏమిటి?

**యజ్ఞానికి అనుమతించాలని రోడ్డుపై 7 గంటల పాటు ధర్నా**

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*





ఎప్పుడు సంచలనాలకు నెలవుగా నిల బడుతుంది నార్కట్‌పల్లి. తాజాగా మరో సమస్య వచ్చి పడింది. మాలధారణ చేసి నియమ నిష్ఠలతో నిత్య పూజలు నిర్వహించుకునే స్వాములు కొన్ని బలమైన కారణాల కారణంగా రోడ్డెక్కే దుస్థితి ఏర్పడింది. వివరాలలోకి వెళ్ళగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక ఆంజ నేయ స్వామి భక్తులు స్వామి వారి దేవాలయం ఎదురుగా గల అంగడి స్థలంలో పూజలు నిర్వ హించాలని తలపెట్టి అనుమతించాలని అధి. కారులను కోరగా అందుకు వారు నిరా కరించడంతో సమస్య రోడ్డెక్కింది. గ్రామ కంఠం భూమిలో మాలధరులంతా కలిసి హోమం చేస్తామని ముందుగా అధికారులకు సమాచారం అందించినా అందుకు వారు నిరాకరించడంతో ఆగ్రహించిన స్వాములు సోమవారం ఉదయం అనుమతి నిరాకరణకు నిరసనగా ర్యాలీని నిర్వహించి ప్రజల మద్దతు కోరగా వ్యాపరస్తు లంతా మద్దతు తెలుపుతూ స్వఛ్ఛందంగా దుకాణ సము దాయాలను మూసివేశారు. ఎన్నో సంవత్స రాలుగా అదే స్థలంలో హనుమాన్ యజ్ఞం, ఇరుముడి ధారణ, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయితీకి చెందిన గ్రామ కంఠం భూమి, కూరగాయల అంగడి స్థలంలో ఈ సంవత్స రం కూడా హనుమాన్ యజ్ఞం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంటే ఒక వర్గానికి చెందిన వారు చేసిన ఆరోపణలకు తలొగ్గి అనుమతిని నిరాకరించడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ప్రజలు, స్థానికులు పూజా కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కొరుతూ స్థానిక బస్టాండ్ ఆవరణలో పట్టణ ప్రజలు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములంతా కలిసి ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు రాస్తారోకో నిర్వహించారు. అయినప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడంతో రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. దీనికి తోడు సమాచారం తెలుసుకున్న నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నిరసనలో పాల్గొనడంతో సమస్య వేడెక్కింది. గంటల తరబడి బైఠాయించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఒక దశలో స్వాములు ఆగ్రహానికి గురయ్యారు. రోడ్డుపైనే మద్యాహ్నం భిక్ష ముగించుకుని ఆందోళణ కొనసాగించారు. అంతకుముందు నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతికుమార్ ఆందోళణ చేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని, అయ్యప్ప ఆంజనేయ స్వాములను అరెస్టు చేయడానికి ప్రయత్నించినప్పటికీ సమస్య తీవ్రతరం అవుతుండడంతో వెనక్కి తగ్గి సున్నితంగా సమస్యను పరిష్కరించాలనే గంటల తరబడి వేచి చూశారు. చివరికి మండల అధికారుల జోక్యంతో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళణకు దిగిన స్వాములు వెనక్కి తగ్గారు. ఆందోళణ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు అధికారులు అందరికీ చెందిన భూమిలో ఏ కార్యక్రమాలు నిర్వహించకుండా చేస్తున్నా పట్టించుకోకుండా, హిందువులను ఇబ్బంది పెడుతున్నా నిలువరించడంలో విఫల మయ్యారని , హిందువులు ఎన్నో సంవత్స రాలుగా చేసుకుంటున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లా కోర్టు గ్రామ కంఠం భూమిగా తీర్పుని ఇచ్చిప్పటికీ కోర్డు ఉత్తర్వులను అమలు పరచకుండా ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం అధికారులు మానుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రంగా నిర్మాణాలు చేపట్టి సంవత్స రాలుగా వ్యాపారాలు చేసుకుంటున్నా వారిని మందలించకుండా ఒక్కరోజు యజ్ఞం చేసుకుని వెళ్ళిపోతామంటే కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు న్యాయమన్నారు. గతంలో ఆర్డిఓ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ సంవత్స ర కాలంగా ఎందుకు కూల్చివేయలేదని ఘాటుగా ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. స్వాముల యజ్ఞ అనగానే చట్టాలు గుర్తు చేస్తున్న అధికారులు చట్టాన్ని అమలు పరిచి అక్రమార్కులకు ఎందుకు శిక్ష వేయడం లేదని ప్రశ్నించారు. గ్రామ కంఠం భూమి కూరగాయల అంగడి స్థలంలో యజ్ఞం నిర్వహణకు నిరాకరించిన అధికారుల నిర్ణయానికి నరిసనగా నార్కట్‌పల్లి పట్టణ ప్రజలు దుకాణ యజమానులు స్వఛ్ఛందంగా బందు పాటించి స్వాములకు సంఘీభావం తెలిపారు. మహిళలు , వృధ్ధులు ముందుకు వచ్చి స్వాములకు మద్దతు పలకడం గమనార్హం. సమస్య పరిష్కారం ఆయ్యేవరకు పట్టణ ప్రజల సహాకారంతో బందు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.




## ఒకటవ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*చిట్యాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వార్డు ఆఫీసర్లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఇంటింటి సర్వేను సోమవారం నిర్వహించారు. ఇండ్లు లేని పేదలు ప్రజా పాలన లో ఇచ్చిన ధరఖాస్తుల ద్వారా ఇంటి స్థలాలున్న వారిని గుర్తించి లబ్దిదారుల వివరాలను ఇంటింటికి వెళ్ళి సేకరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఎడ్ల మహాలింగం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దాదే ఉపేందర్రెడ్డి, గంగాపురం లింగస్వామి, మల్లబోయిన మానిక, నూతి రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రవరం సహాదేవులు, రుద్రవరం స్వామి, నాగిళ్ళ రాజు, చొప్పరి లింగస్వామి పాల్గొన్నారు.

## కేతేపల్లి గ్రామపంచాయతీకి హై వోల్టేజ్ విద్యుత్ బల్బులు, వీధిలైట్లు

*కేతేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*



కేతేపల్లి గ్రామ పంచాయతీకి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధుల నుంచి కేతేపల్లి గ్రామపంచాయతీకి రూ. 5లక్షలు హై వోల్టేజి విద్యుత్ బల్బుల విలువైన వీధిలైట్లను ఇచ్చినందుకు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ధన్యవాదాలు తెలియజేస్తూ వాటిని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ సర్పంచ్ జటంగి ముత్తమ్మ, టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నర్సయ్య, మార్కెట్ కమిటి డైరక్టర్ భయ్యా ముత్తయ్య డైరక్టర్ మాందాసు పరిషయ్యా, గ్రామ కారోబార్ ఆశీర్వాదం, మెకానిక్ అక్కెనపల్లి నాగయ్య ఐతగోని గౌడ్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నూతన బూత్ 301 అధ్యక్షులుగా బొజ్జ సుధాకర్

**కేతేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల చీకటిగూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ 301 అధ్యక్షులుగా బొజ్జ సుధాకర్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు క్రియాశీల సభ్యత్వం ఇంచార్జిమండల వెంకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం కన్వీనర్ గడ్డం వేణుగోపాల్‌రెడ్డి కో కన్వీనర్ రాచకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు అయితగోని అనిత, మండల ప్రదాన కార్యదర్శి బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, గోపనబోయిన కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమయిన ధనుర్మాసోత్సవాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



గోదాదేవి రూపంలో శ్రీనివాసుని పరి పరి విధాలుగా పూజించి ప్రసన్నం చేసుకుని వివాహం ఆడిన ఘట్టాలను పాశురాల రూపంలో పఠించి పూజించే ధనుర్మాసోత్స వాలు నార్కట్‌పల్లి పట్టణం కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రతి రోజు సూర్యోదయానికి పూర్వమే తెరుప్పావై పాశురాల పఠనం, గోత్రనామార్చనలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధానార్చకులు కారంపూడి వెంకటాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు. ఈ నెల 16 నుండి జనవరి 13 వరకు నిర్వహించే ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా ప్రతి శుక్రవారం కుంకుమార్చన, నెల రోజుల పాటు గోత్రనామార్చనలు, తొలి ఏకాదశి కుంకుమార్చన, జనవరి 11న కూడార్రై ఉత్స వాలను నిర్వహించనున్నామని, పాల్గొన దలచిన భక్తులు ఆలయ కమిటి సభ్యులను సంప్రదించాలని కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్య లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణినీ, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎండిసిఎస్ఓ రాంపతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఎల్ డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరవధిక సమ్మె

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 16*

నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏడవ రోజు నిరవధిక సమ్మె ఉదృతంగా కొనసాగించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మోనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలని లేని యెడల సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. గత సంవత్సరం అంతా 13.09.2023 న హన్మకొండల. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి



సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారు..మా యొక్క న్యాయమైన డిమాండ్లు. 1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలి. 2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 3. సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 4. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామ కాలలో వెయిటేజ్ కల్పించాలి. 5. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి. 1100 ఉద్యోగులలో దాదాపుగా 800 మంది ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ గౌరవ సలహాదారులు డి. నీలాంబరి పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియ జేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి కోశాధికారి పుష్పలత సాయిల్ ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు, ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు మరియు రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మరియు వివిధ రాజకీయ పార్టీలు సిపిఎం జిల్లా నాయకులు ఎండి సలీం దండం సత్త య్యతుమ్మల పద్మ ఔటర్ రవీందర్ అద్దంకి నరసింహ గాదె నరసింహ కోట్ల అశోక్ రెడ్డి గంజి నాగరాజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ జగదీష్ చంద్ర ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ జిల్లా కోశాధికారి ఎండి ఖాదర్‌హాజరై మద్దతు తెలిపారు.

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 16** సోమవారం ఆమె జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న జాతీయ క్యాన్సర్ ,మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీ లించారు. ఈ కేంద్రంలో ఫిజీషియన్ తో పాటు, ఆంకాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు, అవసరమైన అన్ని మౌలిక వసతులను, స్పెషలిస్టును ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకు అవసరమైతే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ, సి టి స్కాన్, ఎస్ ఎన్ సి యు, ఎమర్జెన్సీ, ఐసీయు వార్డులను పరిశీలించారు. ఐ సి యు ,ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి ద్వారా మెరుగైనసేవలు అందించే విధంగా చూడాలని చెప్పారు. ఆస్పత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ఐసియు ,ఎస్ ఎన్ సియు ద్వారా ఆనందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు . డయాగ్నిస్టిక్, ల్యాబ్ పరీక్షల ను పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ పుట్లశ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు, తదితరులు ఉన్నారు.



# రోడ్డుకు ఇరువైపులా కమ్మేస్తున్న కంపచెట్లు

**తాటికొల్ రోడ్డుపై ప్రయాణికుల ఇబ్బందులు**

**ఎదురుగా వాహనం వచ్చిన దారి ఇవ్వలేని పరిస్థితి**

**కంప చెట్లు గీరుకుపోయి ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 16:** మండలంలోని తాటి కోల్ వెళ్లే రహదారిలో ఇరువైపుల కంపచెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో వాహనదారులకు అసౌకర్యంగా మారింది. సంబంధిత అధికారులు కంప చెట్లు తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే దేవరకొండ పట్టణం నుండి తాటికోల్ వెళ్లే రోడ్డుకు విరువైపులా ఉన్న కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. ఇదే రోడ్డులో వివిధ గ్రామాల నుండి బైక్ లు , ఆటోలపై దేవరకొండ పట్టణానికి తరచుగా వివిధ పనుల నిమిత్తం ప్రజలు వెళ్తుంటారు. ఈ క్రమంలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. ఈ దారి గుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాగా ఈ రోడ్డు మార్గంలో కాచారం, వైదోని వంపు, గొల్లపల్లి, తాటికోల్, మంగలోని బావి, కామేపల్లి, నెమలిపూర్, ఖానాపూర్, గౌరారం, ప్రజలకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించకపోవడంతో ప్రయాణం ఈ మార్గాన ఇబ్బంది కారంగా మారింది, రోడ్డుకు అడ్డంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ఎదురుగా వాహనాలు వచ్చిన దారి ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఎదురుగా వచ్చే వాహనం వెళ్లేందుకు ప్రయత్నం చేస్తే కంప చెట్టు గీరుకు పోయి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## నల్లగొండ




# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

**జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 16** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రూప్॥ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**పరీక్షా కేంద్రాల వద్ద 600 మంది సిబ్బందితో పటిష్ట భద్రత...**

**ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ...**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 16** నల్లగొండ పట్టణ కేంద్రంలోని ది నల్గొండ పబ్లిక్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును జిల్లా ఎస్పి పరిశీలించి మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ ॥ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా 87 పరీక్ష కేంద్రాల వద్ద దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 తీవిళీళీ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పోలీసు అధికారులకి సిబ్బందికి సూచించారు. అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగు తున్నాయని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# గోశాల కూల్చివేసిన దుండగులను డీజీపీ కఠినంగా శిక్షించాలి

## రామరాజ్యం వ్యవస్థాపకులు వీర రాఘవరెడ్డి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

బహుదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలను కూల్చివేసిన ఘటనపై వెంటనే డీజీపీ స్పందించాలని రామరాజ్యం వ్యవస్థాపకులు త్యాగరాజు బంటు వీర రాఘవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరి పట్టణంలోని రహదారి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,..గోశాల కూల్చివేత ఘటనపై యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, ఆలేరు ఎస్సై రజినీకర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవరిస్తున్నారని ఆరోపించారు. దోశులను కఠినంగా శిక్షించవలసిన పోలీసులు బాధితులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలకు ప్రజలే ప్రభువులని ఆ విషయం పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు.పోలీసుల తీరు మార్చుకోకపోతే సీఆర్పీసీ సెక్షన్ 43, నూతన చట్టం బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 40 ని తామే ప్రయోగిస్తామని హెచ్చరించారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమే రామరాజ్యం ఏర్పడిందని, రామరాజ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక సేనాలను నియామకం చేస్తున్నామన్నారు. సమాజానికి కాపాడవలసిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన గుర్తుచేశారు. పోలీసులు గోశాల ధ్వంసం విషయంలో "గోర ", అగోరాలు, నాగసాదవులు, హిందూసంఘాలు స్పందించాలని పిలుపు నిచ్చారు.ఆర్టికల్ 48 ప్రకారం గోసంరక్షణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని గుర్తు చేశారు.దాడి చేశారని ఫిర్యాదు చేసిన వారినే పోలీసులు నిర్బంధిస్తున్నారని. గోశాల కమిటీ కి లోయర్ కోర్టు, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పోలీసులు బేకతర్ చేస్తున్నారని అరోపించారు.ఈ సమావేశం లో రామరాజ్యం ఇందూరు బాధ్యులు సాయి నాధ్,నాయకులు జంపాల దశరథ, దయ్యాల సంపత్, పెరపు ఆనంద్,పాశికంటి సంపత్, కుండే గణేష్, లక్కాకుల రమేష్, పల్లె సత్యనారాయణ, కడగచ్ శ్రీనివాస్, రాయపురం భాస్కర్, లక్కాకుల శ్రీరామ్, చెక్క శేఖర్ పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి పదునెట్టంబడి మహ పడిపూజ

## పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన కొమిరె శ్రీకాంత్ గురు స్వామి అయ్యప్ప స్వామి పదునెట్టడంబడి మహా పడిపూజ బర్ల ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అయ్యప్ప స్వామి దీక్షల ద్వారా మనసుకు శారీరానికి ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, గోరు కంటి బాలచందర్, కొలను దేవేందర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జక్కి నగేష్, సొమారం చంద్రయ్య, బెజ్జం శ్రీనివాస్, మద్దూరి జంగయ్య, కొమిరె నవీన్ యాదవ్, గురు స్వాములు శివుడు వెంకటేష్, మద్ది రామాంజనేయులు, రమేష్, బాలరాజు గౌడ్, రాజ మల్లేష్, శ్రీరామ్ సన్నిధాన స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు.

*ముత్కూర్ డిసెంబర్ 16 ప్రభాతవార్త.*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశాఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు జంగ శీను రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు మున్సిపల్ ప్రధాన గజ్జి మల్లేష్ మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య బత్తిని తిరుమలేష్ దండ బోయిన మల్లేష్ వర్రె శీను అండెం రాజిరెడ్డి దాసరి తిరుమలేష్ సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య సామ పద్మా రెడ్డి మహిళా నాయకురాలు దెబ్బటి శైలజ మల్లం అనిత బుసిపాక లక్ష్మి మెట్టు జానమ్మ వార్డు అధ్యక్షులు అన్నం దాసు విద్యాసాగర్ బోడ శీను సుధ గాని వెంకన్న తాటి లక్ష్మణ్ అమరేందర్ చంద్రమోళి గడ్డం యాదగిరి కనకరాజు గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి దొండ నరసయ్య వల్లందాస్ వెంకటయ్య బండి వెంకటేష్ నేల కంటి మచ్చ గిరి నాయకులు మురగాల శీను కూరెళ్ళ చంద్రశేఖర్ మొరిగాల వెంకన్న కూరెళ్ళ రమేష్ కొమ్ము సైదులు బందెల శీను కల్వల శోభన్ కోక బిక్షం దండ బోయిన సత్తయ్య ఎర్రబెల్లి పరుశురాములు కల్వల వెంకన్న పొన్నబోయిన మత్స్యగిరి జిట్ట సాయికుమార్ దాసరి నరేష్ ఎండి జలాల్ ఎండి హజీముద్దీన్ లక్ష్మయ్య బుచ్చయ్య కొంపెల్లి అంజయ్య కొంపల్లి రమేష్ చేతరాసి చంద్రయ్య కొంగరి మల్లేష్ దండ్ల కళ్యాణ్ చెడ్డిపల్లి ఆనంద్ మొదలగు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు






# చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి..

*గుండాల డిసెంబరు 16 ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు నేడు నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని గ్రామ పంచాయితీ కార్మికుల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ కు వివిధ డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు .ఈ



సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇటుకల పరశురాములు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగాలు భద్రత లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వము తీసుకువచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వము కూడా పట్టించుకోలేదని ,గత ప్రభుత్వ విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కారోబార్ ,బిల్ కలెక్టర్ల కు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ,ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని ,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు .గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగుల భద్రత కల్పించాలి డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించే చలో హైదరాబాద్ సమావేశానికి కార్మికులందరూ హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూడిది రాములు ,సూదగాని రామచంద్రయ్య, ఆవుల సురేందర్ ,ఎలికట్టి మల్లయ్య, అన్నెపర్తి గిరిబాబు, పందుల ఇందిర, నరసింహా చారి ,ఎల్లయ్య ,నరసింహా పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ను అనుమతించాలి

*అడ్డగూడూరు, డిసెంబర్ 16 ప్రభాత వార్త:*

తమ డిమాండ్ల సాధన కోసం నేడు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతించాలని కోరుతూ సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ కార్మికులు ఎంపీడీవో శంకరయ్యకు వినతి పత్రం అందజేశారు.గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి, కేటగిరి వారిగా వేతనాలు పెంచి జీవో 51ను సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఈనెల 20 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.

# రెవెన్యూ డివిజన్ చేసేంత వరకు ఉద్యమాన్ని ఆపం.

*మోత్కూర్ డిసెంబర్ 16 ప్రభాతవార్త.*

మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేసేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు మోత్కూరు మండలాన్నిడివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు జిల్లా కేంద్రమైన భువనగిరి వెళ్లాలంటే త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంత్యంత వెనుకబడిన మోత్కూరు పేరు గొప్ప అన్న చందంగా తయారైందన్నారు.గత ప్రభుత్వం ప్రజల పరిపాలన సౌలభ్య సౌకర్యం కొరకు 5 మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు.మోత్కూరు మండలానికి అనుసంధానంగా ఉన్న ఆత్మకూరు (ఎం), గుండాల, అడ్డగూడూరు మోట కొండూరుమండలాలతో పాటు అవసరమైతే నూతనంగా ఏర్పాటు కానున్న వేములకొండ అమ్మన్నబోలు మండలాలతో కలిపి రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు మంచి అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సింహ్మా, క్రాస్ సంస్థ ప్రతినిధి అర్ధ ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు బిరుదు శ్రీనివాస్ నాయకులు పల్లగొర్ల నర్సింహ్మా యాదవ్ సిరిగిరి మస్తాన్ ఎర్రబెల్లి ముత్తయ్య పిట్టల చంద్రయ్య,పోతరబోయిన నర్సింహ్మా బోడ యాకు తీగల నర్సింహ్మా పురుగుల శ్రీను తదితరులు



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు అన్నారు.సోమవారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు రాజీవ్‌గాంధీ స్టేడియంలో నల్లగొండ జిల్లా డివైఎస్‌ఓ నర్సి రెడ్డి అధ్వర్యంలో సిఎం కప్ జిల్లా బేస్‌బాల్ జట్టు క్రీడాకారుల ఎంపికలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేలా తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18న నుండి 21 వరకు గచ్చిబౌలిలోనిర్వహించనున్న బేస్‌బాల్ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం జిల్లా బేస్‌బాల్‌అసోసియేషన్ కార్యదర్శి చిర్ర మల్లేష్‌యాదవ్, క్రీడాకారులు డిఎస్‌పికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, బాక్సింగ్ కార్యదర్శి రవీందర్‌గౌడ్, కౌన్సిలర్ జానీ, మాజీ సర్పంచ్ బంటు కిరణ్,కోచ్‌లు మౌనిక, శంకర్, పిఇటి మంజుల, మేనేజర్లుగా వేణు, శోభా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలష మండల పూజ

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం కలష మండల పూజోత్సవం అలయ కమిటి చైర్మన్‌ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిల అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ పూజోత్సవ ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న పలు సేవా ధార్మికకార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు గుడిపాటి నవీన్, హరీష్,మిత్రా నవీన్, దప్పు శ్రీనివాస్, కిషోర్‌రెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, శివ, శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు,బిఎల్‌ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

శిలిగితెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు శిలిగితి గిఠ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్ పిలుపుమేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాల



చెల్లింపు, నోషనల్ సర్వీస్ సాధన,శిలిగి లకు జూనియర్ లెక్చర ర్లు గా ఉద్యోగ్ న్నతి, హెల్త్ కార్డు మం జూరి తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు, ఆన్, ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల

*మాడుగులపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా యాసంగి పంటకు,డిసెంబర్ 15తారీకు నుండి ఆన్, ఆఫ్ పద్ధతి లో నీటిని విడుదల చేయనున్నట్లు ఆయకట్టు రైతులు అందరు ఈ రభి కీ, ఆరుతడి పంటలు వేసుకోవాలని నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వినియోగించుకోవాలని, ఆయకట్టు చివరి భూముల వరకు నీరు అందే విధంగా రైతులు సహకరించాలని, డిసెంబర్ 15నుంచి ఏప్రిల్ 14 వరకు



మొత్తంగా 7 విడతల్లో, విడతకు 6నుంచి 9రోజుల వరకు ఆన్, ఆఫ్ పద్దతి లో నీటిని విడుదల చేయనున్నట్లు సాగర్ పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ఇంటిగ్రేటెడ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్కిటిక్

*గరిడేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :*



ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన ఆర్కిటెక్ట్ గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఉపవ ముఖ్యమం త్రి, మంత్రులు శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ ప్రదేశాన్ని బెంగళూరుకు చెందిన ఆర్కిటెక్ట్ మనోజ్ పరిశీలించారు. స్కూల్ ప్లానింగ్, ఆ ప్రదేశం యొక్క స్థితిగతులు, పరిసరాలు, భూమి తదితర వివరాలను ఆయన తెలుసుకున్నారు. త్వరలోనే పనులను మొదలు పెడతామని తెలిపారు. ఆయన వెంట ఆర్ అండ్ బి డి ఈ మంత్రి పిఆర్ఓ రామ్ రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, జాన్ ఖాన్ తదితరులు ఉన్నారు

## లగచెర్ల రైతులకు మద్దతుగా, నిరసన, ర్యాలీ ని విజయవంతం చేయండి :

*మాడుగులపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

లగచెర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్న ల చేతులకు బేడీలు వేసిన, ఈ కాంగ్రెస్ నిరంకుశ అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,



డిసెంబర్ 17 న, మంగళవారం నాడు మండల కేంద్రం లో, మిర్యాలగూడ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నుండి సాగర్ రోడ్డు నందు గల, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసే కార్యక్రమం ఉన్నందున, మండలంలోని (బిఆర్ఎస్ )పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలనీ, (బిఆర్ఎస్) మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మండల నాయకులకు, బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

*మద్దిరాలడిసెంబర్ 16: ప్రభాత వార్త :*

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల రవీందర్ రావు, జీలకర్ర చంద్రమౌళి, పాతూరి లింగారెడ్డి,కోడి శ్రీను, వద్దానం మనుసూదన్, దామర్ల



వెంకన్న, భూసాని ఉమామహేశ్వర్, మల్లాల నరసయ్య, సూరారపు రాజు, బద్దం అమృత రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఇసుక కొరత నివారించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

### కో-కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ఇసుక కొరత నివారించాలని అఖిలభారత బంజారా సేవా సంఘం కో-కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కువినతిప త్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ ఆరు నెలలుగా మిర్యాలగూడలో ఇసుక దొరకక భవన నిర్మాణదారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే అదనుగా కొందరు అధిక ధరకు విక్రస్తున్నారని పేర్కొన్నారు.మన దగ్గర ఇసుక అధిక రేటుకు విక్రయిస్తున్నందున అంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అధికారికంగా ఇసుక ట్రాక్స్ కట్టి తీసుకొనిరావాడానికి తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## ప్రతిభా పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



అలోచన శక్తి మెరుగుపడేందుకు విద్యార్థులు ప్రతిభా పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంఇఓ బాలునాయక్ అన్నారు.తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడలో జరిగిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను అంచనా వేయడం కోసం, విద్యార్థుల్లో అలోచనా శక్తిని పెంపొందించడం కోసంప్రతిభా పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్, దశరథ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, టీఎంఎఫ్ డివిజన్ బాధ్యులు సైదిరెడ్డి, శ్రీశైలం, తాపూరియా, స్వామి, జ్యోతి, సైదులు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సత్యనారాయణ యాదవ్‌కు అరుదైన సత్కారం

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తు శిల్పి, వాస్తురత్న, వాసు బ్రహ్మ ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్య నారాయణయాదవ్‌కు ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో సోమవారం జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ అస్ట్రాలజీ ఫెడరేషన్ నిర్వహించిన వేదిక్ అస్ట్రాలజీ కాన్ఫరెన్స్‌లో



వేదిక్ జ్యోతిష్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. పలువురు జ్యోతిష్యులు వేదపండితులు పీఠాధిపతులు మఠాధిపతుల అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగద్గురు రామానుజాచార్య, జి.మహారాజ్ విద్యా భాస్కర్‌జి మహారాజ్ చేతులమీదుగా ఈ వార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత సత్యనారాయణయాదవ్‌మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడడం ప్రతి భారతీయుని బాధ్యతని, ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం తన అదృష్టమన్నారు.మిర్యాలగూడ పేరు ప్రతిష్టలను దశ దిశలచాటిన అవార్డు గ్రహితను పలువురు అభినందించారు.

## భవస్విని మిరప పంట క్షేత్ర పరిశీలన

*నాగారం డిసెంబర్ 16 ప్రభాతవా*

మా సీడ్స్ ఇండియా ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారి భవస్విని మిరప పంట ను డిస్ట్రిబ్యూటర్ పరిశీలించారు.సోమవారం నాగారం మండల కేంద్రానికి చెందిన రైతులు బానోతు భాష , శంకర్ లు సాగుచేసిన రెండెకరాల మిరప పంటను మండలనికి చెందిన వివిధ గ్రామాల 500 మంది రైతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ బింగి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు నూతన రకం వంగడాలను ఎంచుకొని అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.భవ్యస్విని మిరప విత్తన సాగు వలన అధిక దిగుబడి వివిధ రకాల తెగుళ్లను తట్టుకునే రకం తేలికపాటి నేలకు అనువైన రకం పంట చివరి కోత వరకు కాయ గింజ



సైజు తగ్గకుండా ఉంటుంది. మార్కెట్లో అధిక రేటు పలికి రైతులకు మంచి నాణ్యమైన దిగుబడులు ఇచ్చే విత్తనం రైతు లాభాల బాటలో పయనిస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ సందీప్ రైతులు రమేష్ వెంకన్న శ్రీనివాస్ లింగయ్య మహేష్ యాదగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

*. రాజపేట డిసెంబర్ 16 ప్రభావతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న రఘునాథపురం గ్రామం లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన, శ్రీదేవి,భూదేవి, సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ధనుర్మాసం మొదటి రోజు అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో,ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శిష్య బృందం వికాస తరంగిణి సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ధనుర్మాస కలశ స్థాపన అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిగింది. అనంతరం ప్రత్యేక వేదికపై వేంచేపు చేసిన శ్రీ గోదా రంగనాథుల మూర్తులను పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు, మన్య సూక్త పఠనాలతో, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారిని అమ్మవార్లను నూతన వస్త్రాలతో పూలమాలలతో శోభాయ మానంగా రమ్య మనోహరంగా అలంకరించి శ్రీ స్వామివారి అమ్మవార్లకు సహస్ర నామార్చనలు,అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారికి నైవేద్యం నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఆలయ అర్చకులు రఘునాథచార్యులు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంతిరి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

*మోటకొండూర్ ప్రభాత వార్త డిసెంబర్ 16*



మండల పరిధిలోని తేర్యాల గ్రామానికి చెందిన దొంతిరి నీరజ నరసింహారెడ్డి కుమారుడు దొంతిరి కార్తీక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం సాయంత్రం హైదరాబాదులోని కొంపల్లిలో వారి స్వగృహంలో కార్తీక్ రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కార్తీక్ రెడ్డి తల్లిదండ్రులు విరజ నర్సింహారెడ్డిలను ఓదార్చి ధైర్యం చెప్పారు

## గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేసి వేతనాలను పెంచాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కు కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని అన్నారు. జీవో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని కారోబార్లను బిల్ కలెక్టర్లుగా స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లింపులో జరుగుతున్న జాప్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న ఇందిరా పార్కులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు. ఈనెల 20వ తేదీ తరువాత నిరువధిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎరుకలి స్వామి గౌడ్, కోశాధికారి తూటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కసిర బోయిన శ్రీశైలం యాదవ్, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, మల్లేష్ ,సిబ్బంది ఎల్లమ్మ, చంద్రమ్మ ,భాగ్యమ్మ ,మల్లేష్, నరసింహ పాల్గొన్నారు



## తండ్రి బతికుండగానే అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న పెద్దకొడుకు....

### న్యాయం చేయాలని మిగిలిన ముగ్గురు కొడుకులు కలెక్టర్ కు విన్నపం

*రాజపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



తండ్రి పోకల చంద్రయ్య మరణించక ముందే వీరాసత్ ద్వారా రెవెన్యూ అధికారులతో కుమ్ముక్కైన పెద్దకొడుకు నాగభూషణం భూమికా చేశారని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు మిగిలిన ముగ్గురు కొడుకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన పోకల చంద్రయ్య కు సంబంధించిన 2 12 ఎకరాల భూమిని చంద్రయ్య పెద్ద కొడుకు పోకల నాగభూషణం మిగిలిన ముగ్గురు రాములు, నరసయ్య, కిషోర్ లకు సంబంధం లేకుండానే పెద్ద కొడుకు రెండెకరాల 12 గుంటలు కాజేశారని చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేసిన లేఖలో పేర్కొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ నామ జప యజ్ఞం

### ప్రసాద దాత లోక శ్రీశైలం శ్రీవాణి దంపతులు.

*రాజాపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్త న జరిగింది. ప్రసాద దాతలు రఘునాథపురం గ్రామానికి చెందిన లోక శ్రీశైలం శ్రీవాణి దంపతులు ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, మహిళలు, చిన్నారులు తదితరులున్నారు.




## మాజీ ఎమ్మెల్యే.డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదినని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

*తుంగతుర్తి.డిసెంబర్ 16. ప్రభాతవార్త*



విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు దోహదపడతాయని మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ అన్నారు సోమవారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డి ఆర్ ఆర్ ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ గారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 12 పాఠశాలల నుండి 12 టీంలు పాల్గొన్నాయని ప్రథమ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గొట్టిపర్తి పాఠశాల 3016 రూపాయలు గెలుపొందారని ద్వితీయ బహుమతి తుంగతుర్తి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల గెలుపునిందని వారికి 2016 రూపాయలు తృతీయ బహుమతి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల వారికి1016 రూపాయలు గెలుపొందా రూ ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి టీం విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాజీ సర్పంచ్ తునికి సాయిల్ గౌడ్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపగాని శ్రీనివాస్. గునుగంటి సంతోష్.ఉప్పుల నాగమల్లు. గోపగాని వెంకన్న. తడకమల్ల రవికుమార్.వెంకటేష్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా

*తుంగతుర్తి.డిసెంబర్ 16. ప్రభాతవార్త*



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోమవారం బీఆర్ఎస్ పార్టీ మహిళా సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపైధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుండా గాని కవితా రాములు గౌడ్. టిఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి.మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచలేదని మహిళలకు 2500 ఆర్థిక సహాయం. కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం.ఆడపిల్లలకు స్కూటీలు. ఆసరా పెన్షన్ 4000 పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదనిఅన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల లో అయిన వెంటనే అమలు చేస్తూ ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు తాటికొండ సోమలక్ష్మి. రేగటి మంజుల. ఆకారపు మంజుల. బొంకూరి విమల.కలకోట్ల నరసమ్మ. ప్రేమలత. చింతకుంట్ల ముత్తమ్మ. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య. గుండ గాని రాములు గౌడ్.దొంగరి శ్రీనివాస్.కడారి దేవదాసు.తునికి సాయిల్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి

*మోతె.. డిసెంబర్16 ప్రభాతవార్త..*

మండలంలోని ఉర్లుగొం డగ్రామంలోని పార్వతి సమేత నాగలింగేశ్వర దేవాలయం లో గురుస్వామి కుంట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 21 మంది స్వాములకు అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. 41 రోజులు దీక్ష అనంతరం అయ్యప్పలు శబరి వెళ్లేందుకు స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రమేష్, గట్టు, లక్ష్మీనారాయణ,అప్పల లక్ష్మయ్య,, గుండ్లపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# యాదాద్రిలో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవములు

*యాదగిరిగుట్ట డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16వ తేదీ నుంచి జనవరి 14,2025 వరకు (33 రోజులు) ధనుర్మాస ఉత్సవములు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి ఉదయం 5.45 వరకు శ్రీ స్వామి వారి ఆలయ ముఖ మండపంలో ఉత్తర భాగంలో అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా వచ్చే నెల 13వ తేదీన రోజున రాత్రి 7 గంటలకు గోదా కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడునని, 14వ తేదీ ఉదయం 11:30 నిమిషాలకు



ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవస్థాన కార్యనిర్వహణ అధికారి భాస్కరరావు కోరారు.

## ఆర్ అండ్ బి అధికారులను సస్పెండ్ చేయాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఆర్ అండ్ బి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం జేతిరామ్ తండా నుండి సంగ్య తండా మధ్యలో వాటర్ కెనాల్ ఉందని ఆ వాటర్ కెనాల్ ను మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో 20 ఏళ్ల యువకులు ఇద్దరు చనిపోయారని అన్నారు. గతంలో రెండు, మూడు లారీలు, ఆటోలు ,స్కూటర్లు ,బైకులు పడి కాళ్లు చేతులు విరిగి పాణాలు కోల్పోయారని అన్నారు. ప్రతిరోజు స్కూల్ బస్సులు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి వరుస ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు అనేకసార్లు



ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకో లు చేశామని ఎలాంటి ఫలితం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకొని మూలమలుపు వద్ద ఉన్న కెనాల్ ను మార్చాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

*ఆలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఆలేరు మండల పట్టణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు గంధ మల్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని దూడ సంకల్పంతో విద్యార్థులకు ఏకకాలంలో 40 మిస్ 200 కాస్మెటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్ సహకారంతో పాలాభిషేకం నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉత్త పవన్, కాసుల భాస్కర్, పూలేపాక నితిన్ రంజిత్ పర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శీవెంకటేశ్వర స్వామి వారిని సతీ సమేతంగా దర్శించుకున్న లోక శ్రీశైలం శ్రీవాణి లు

*రాజపేట డిసెంబర్ 16 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాద꞉పురం యాదాద్రి శ్రీ వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని సోమవారం ధనుర్మాసం ప్రారంభోత్సవం సందర్భంగా రఘునాథపురం వాసులు ఆలయ శాశ్వత ధూప దీప నైవేద్య దాతలు లోక శ్రీశైలం శ్రీవాణి దంపతులు కుటుంబ సమేతంగా ధనుర్మాసం సోమవారం పర్వది నాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని శ్రీ స్వామివారికి అమ్మవార్లకు సువర్ణ పుష్పార్చన అష్టోత్తర శతనామార్చనలు సహస్రనామార్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు సౌమిత్రి రఘునాథచార్యులు శ్రీశైలం పుణ్య దంపతులను , శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు..

*రాజపేట డిసెంబర్ 16 ప్రభావతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న రఘునాథపురం గ్రామం లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన, శ్రీదేవి,భూదేవి, సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ధనుర్మాసం మొదటి రోజు అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో,ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శిష్య బృందం వికాస తరంగిణి సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ధనుర్మాస కలశ స్థాపన అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ో పాల్గొన్నారు.

## రాజపేట ఉన్నత పాఠశాలకు తరగతి గది నిర్మించి బహుకరించిన పూర్వ విద్యార్థులు

*రాజాపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1977 78 ఎస్.ఎస్. సి పూర్వ విద్యార్థులు కలిసి తరగతి గదిని నిర్మించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల ఆవరణలో గడిపి చదువుకున్న సమయంలోని పాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలను వదిలి 46 సంవత్సరాలు పూర్తయి విద్యాబుద్ధులు సంస్కారం క్రమశిక్షణ నేర్చుకున్న అదే పాఠశాలకు అమ వంతు సహకారం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలకు మున్ముందు మరిన్ని సేవలు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు సట్టు జయంత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు . 1977 78 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల నిర్మించిన తరగతి గదిని పూర్వ విద్యార్థి సందిల రాములు ప్రారంభించారు. తరగతి గదిలో అవసరమైన వసతుల ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇష్టంతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు తీసుకొచ్చి లక్ష్యం సాధించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మోటివేషన్ చేస్తూ ఉపన్యాసించారు. 46 సంవత్సరాల తర్వాత 60 సంవత్సరాల దాటిన ఈ పూర్వ విద్యార్థులందరూ ఆనందంగా గడిపి కలసి భోజనాలు చేశారు. 1977 78 పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారని అభినందనీయులని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంతులు కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పూర్వ విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.




## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స చిభిరం

*తుర్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గోపాలమిత్ర సెంటర్ పెద్దతండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భగోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స నిర్వహించారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు నిర్వహించి మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి, దూడలకు నటల నివారణ మందులు, క్యాల్షియం టానిక్ లను అందజేశారు. రైతుల కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. విటమిన్ ఇంజక్షన్లు ఇచ్చారు. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఎస్ డాక్టర్ రామచంద్రారెడ్డి ,డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ సునీత, సూపర్వైజర్ భానుచందర్, పశు వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ శేఖర్, రవి, విఏలు రాఘవేంద్ర, శంషాద్దీన్ గోపాలమిత్రలు వీరు, బాలేష్, హర్ష మహేష్, పి ప్రవీణ్ ,కె ప్రవీణ్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార*



_తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ గృహంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సురేందర్, రాజాపేట మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, భాస్కర్ నాయక్, నాయకులు రాసాల ఐలేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*తుర్కపల్లి ,డిసెంబర్ 16 ప్రభాతవార్తతుర్కపల్లి*

మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన వీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ గృహంలో పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ అమ్మవారి పూజ అనంతరం అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు పత్తిపాటి హనుమంత రావు,తిప్పారం నగేష్, తిప్పారం బహ్మాచారి,పుట్ట ఆంజనేయులు,కట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, కురెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్,లింగాల నరసింహ, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి కిరణ్, గంగరబోయిన కార్తిక్,గిద్దే కరుణాకర్, జిట్టా బాలకిషన్,గిద్దె సుధాకర్,దానబోయిన బొందయ్య,గుంటి బాల మల్లేష్,కొడారి రామస్వామి, పోతరాజు కృష్ణ,కొండం మణికంఠ,గొప్ప సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంబర్థ

### భక్తులతో కిటకిటలాడిన కోదండ రామాలయం

*నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త*

సూర్యుడు ధను రాశిలో ప్రవేశించి మకర రాశిలో సాగే కాలమైనపరమ పవిత్రమైన ధనుర్మాస ప్రారంభ ఉత్సవాలనునేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం అత్యంత వైభవంగా కన్నుల పండువగ ానిర్వహించారు, వేద పండితులు మొలుగు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పూజారులు ఉపేంద్ర శర్మ, వెంకటరమణ శర్మ లు ప్రత్యేక పూజలు చేసి, తిరుప్పావై సేవాకాలాన్ని నిర్వహించారు, వేకువ జామున మహిళలు భక్తులు శ్రీ కోదండ రామాలయానికి పూజా సామాగ్రి తో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కిక్కిరిసిపోయింది, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించి ప్రసాదాలను పంపిణీ చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం



సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు, ఎస్ ఐ రవీందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవరావు, ఉప్పల కృపాకర్, మురారి శెట్టి రమేష్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి,గొల్ల సుధాకర్, భువనగిరి అంజయ్య, మా శెట్టి సైదయ్య, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కొణతం వెంకటరెడ్డి, యర్రంశెట్టి సత్యనారాయణ, నాగండ్ల వెంకటేశ్వరరావు, సైదాచారి, జగిని సురేష్, మా శెట్టి మోహన్, జెట్టి వెంకన్న,శంకర్ రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గోపూజతో వేణుగోపాలధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణం లోని ప్రాచీన, పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమ వారం గోపూజతో ప్రారంభమ య్యాయి. మొదట గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ చుట్టూ ప్రదక్షిణ గా వించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణ ధారణ,అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. అలాగే గోదా అమ్మవారిని, వేణుగోపాల స్వామి వారిని పట్టు వస్త్రాలతో, పూలు, తులసి మాలలతో చక్కగా అందంగా అలంకరించారు. ధనుమాస ఉత్సవాల్లో భాగంగా దేవాల యాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ప్రసాదాలు రుచికరంగా తయారు చేసేట్టుగా ఏర్పాటు గావించారు. మొదట భక్తుల గోత్రనామాలతో పూజ చేసారు. గోదాదేవి రచించిన తిరుప్పావై ని మహిళ భక్తులు శ్రావ్యంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు స్థానాచార్య లు రామకృష్ణ మాచార్యులు, జగన్నాథ చార్యులు, మోహనా చార్యులు, కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, నందయ్య, పొనుగుపాటి అశోక్, రామిశెట్టి రాము, కంచర్ల అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, వెన్న పద్మ, భారతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

*హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వ్నెచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం వైభవంగ ప్రారంభిం చారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలోని శ్రీకృష్ణ, గోదా దేవి విగ్రహాలకు అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో, పూలు,తులసి మాలలతో కమనీయ రూపంగా అలంకరించారు అనంతరం భద్ర పీఠంపై అదిష్టి పజేశారు. కార్యక్రమాన్ని మొదట గణపతి పూజ తో ప్రారంభించి పుణ్యా హవాచనం, రక్షాబంధనం చేసి అఖండ దీపారాధన గావించారు. శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు.మహిళలు గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలను వీనుల విందుగా వాడి వినిపించారు.. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ముందుగా దేవాలయాన్ని రంగులతో చక్కగా చూడముచ్చటగా ముస్తాబు చేశారు. సాయంత్రం తిరుమల తిరుపతి



దేవస్థానం ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సారధ్యంలో శ్రీమాన్ ముడుంబ దామోదరా చార్యులు తమిళ భాషలో వున్న తిరుప్పావై పాశురాలకు అర్థాలను భక్తులకు వివరించి చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పురుషోత్తమ శర్మ, చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, మహిళ భక్త బృందం సుకన్య, కొత్త లలిత, కౌలూరు శైలజ, ఆండాళ్ళు, పద్మ, సుకన్య, సుగుణ, జ్యోతి, రమణమ్మ, భారతమ్మ, వెంకటరమణ,దుర్గ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

*మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొలువైయున్న శ్రీ గోదా దేవి ఆలయంలో సోమవారం ధనుర్మాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు ధనుర్మాసం మొదటిరోజు కావడంతో గోదాదేవి ఆలయంలో శ్రీమాన్ కుమ్మరి కుంట్ల బద్రి నారాయణ చార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై సేవా కాలము విశేష అర్చనలు జరిగాయి ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ నేటి నుండి జనవరి 15వ తేదీ వరకు గోదాదేవి ఆలయంలో విశేష పూజలు జరుగుతాయని భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు జనవరి 11 శనివారం కుడారై ఉత్సవము జనవరి 13వ తేదీ సోమవారం శ్రీ గోదాదేవి కళ్యాణం వైభవంగా స్వామివారి సన్నిధిలో నిర్వహించనున్నట్లు ఇట్టి కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు 1516 రూపాయలు చెల్లించి కళ్యాణోత్సవంలో పాల్గొనవచ్చు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మనాభచార్యులు పనిభూషణ మంగాచార్యులు నరసింహమూర్తి భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనర సింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు .స్వామివారి కళ్యాణాన్ని తిలక ించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

### మిర్యాలగూడ టౌన్-2 ఏఇ రవీందర్‌రెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఎఫ్‌సిఐ సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 హనుమాన్‌పేట ఫీడర్ కింద విద్యుత్ సరఫరా చేసే 11 కెవివైండింగ్ వర్క్‌లు జరుగుతున్నందున ఈనెల 17న ఉదయం 8గంట నుండి 10గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగానిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం అయన స్థానికంగా మాట్లాడతూ బజాజ్ ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్,కాకతీయస్కూల్ బజార్, వర్షిత హాస్పిటల్, సినాప్స్ కళాశాల బజార్, జనతా బుక్‌స్టాల్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస ్తున్నందునవినియోగదారులు సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ముస్లిం మైనార్టీ కమిటీకి ఎన్నికైన మైనార్టీ నూతన కార్యవర్గం

*నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ముస్లిం మైనార్టీ కమిటీ సమావేశం మోలానా అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన సోమవారంసమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా ఎంఏఖాదర్ పాష్ ఉపాధ్యక్షులు షేక్. బాష కార్యదర్శి గా షేక్ అబ్దుల్ హాఫిజ్ సహయ కార్యదర్శి గాషేక్ అబ్దుల్ ఇస్తియాక్ కోశాది కారి గా షేక్ యూసుఫీగౌరవ సలహ దారులుపఠాన్ ఖదార్ పాష షేక్ మీరా షేక్ ఇబ్రహీంషేక్ రహీం. షేక్ కరిముల్లాకార్యవర్గసభ్యులుగా సయ్యద్ ముస్తాఫా ఎండి ముజీబ్ షేక్ మునవర్ షేక్ మీరా షేక్ జాని షేక్ హుస్సేన్ షేక్ రసులీషేక్ జాని పాష షేక్ ఫైదా షేక్ కలిమ్ పా షషేక్ మునిర్ షేక్ హుస్సేన్ షేక్ రహమతుల్లా షేక్ నజీర్ షేక్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు

## మెగా ఉచిత గుండె,ఎముకల వైద్య శిబిరం కరపత్రం ఆవిష్కంణ

*నేరేడుచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త*




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ తాటికొండ జానకిరామ్ రెడ్డి సహకారంతో ఈ నెల 18 న స్థానిక మున్సిపాలిటీ రహ ాదా రిలో ని బెనర్జీ హాస్పిటల్ లో నిర్వ హించే మెగా ఉచిత గుండె ఎముకల వైద్య శిబిరం కరపత్రాల ను సోమ వారం ఆవిష్కరించారు, లయన్స్ క్లబ్ అధ్య క్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు కోఆర్డినేటర్స్ గుండా సత్యనారాయణ రాచకొండ శ్రీనివాస్ గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ మాజీ అధ్యక్షులు కందిమండ శ్రీనివాస్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ నీలా శ్రీనివాస్ బాలిన సైదులు మాశెట్టి సైదయ్య ఉప్పుల లక్ష్మారెడ్డి టి రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు

## విశేషపూజలతో ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు16, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ లోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయం లో సోమవారం విశేషపూజలతో ధనుర్మాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. వేకువజాము 5.00 గంటలకు సుప్రభాత సేవ, గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చన , స్వామి అమ్మవార్లకి , ఆల్వార్లకు ఆరాధన తదితర నిత్య పూజలను నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారికి విశేష పాశురం విన్నవించారు. అనంతరం అమ్మవారికి మంగళశాసనం, గోష్టి నిర్వహించి దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదా లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని పూర్ణ, రాగం లింగయ్య, మాడుగుల కనకయ్య, మాడుగుల చిన్న మల్లయ్య, యరగాని గురవయ్య, లక్ష్మీనారాయణ, అనసూయమ్మ, పద్మ, ఎలమంచమ్మ, సక్కుబాయమ్మ, లక్ష్మీ, నాగలక్ష్మి, నాగమణి, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో లో ఓల్టేజి, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. లక్కారంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నిధులతో నూతనంగా మంజూరు చేసిన 63కెవి ట్రాన్స్‌ఫార్మన్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఇ సతీస్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబా



షరీఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, జాజుల గణేష్, లందగిరి ఆయదయ్య, గోపనబోయిన మహేష్, ఐలయ్య, ఆకుల యాదిరెడ్డి, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, పాశం కృష్ణ, దొమ్మాటి దయాకర్‌ఎడ్డి, గొడుగు లింగస్వామి, దంటిక లింగస్వామి తదితరులున్నారు.




## అన్ని దానాల్లో కెళ్ల రక్తదానం గొప్పది

### మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

అన్ని దానాల్లో కెళ్ల రక్తదానం గొప్పదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆయాన్స్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఎడో మహారక్తదాన శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని, నిత్యం ఏదో రకంగా రక్తం లేక సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, దీన్ని అదిగమించేందుకు ఆయాన్స్ భార్గవ్ సేవా సమితి ముందుకు వచ్చి విజయవంతంగా 7 రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. ఈ సందర్భంగా వంద మందికి పైగా స్వచ్ఛందంగా యువకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి



ప్రభాకర్‌రెడ్డి, నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబా షరీఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి, ట్రస్టు ప్రతినిధులు బోదుల మురళి, రిజ్జు, బానుప్రకాష్ తదితరులున్నారు.

## ఇంటింటా భగవాన్ నామ సంకీర్తనలు

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ భవానారుషి కళానికేతన్ ఆధ్వర్యంలో గత 88 మాసాలుగా ప్రతి నెల పౌర్ణమి రోజును ఎంపిక చేసుకుని ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మాస పౌర్ణమిని పురస్కారించుకుని మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల కల్లెం పెంటారెడ్డి కాలనీలో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-రజితల నివాసంలో భక్తి కీర్తన గాన నీరాజనం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ధర్మనిరతిని సనాతన ధర్మాన్ని ప్రచారం చేశారు. బావనారుషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుతున్నప్పుడు హారతిగా మలుగుతున్నప్పుడు సురభిలంగా పరిమళాలను పరివ్యాప్తం చేసే దిశగా మనిషి ధార్మిక సంపత్తిని పెంపొందించుకోవాలన్నారు. ధన సంపత్తి కన్నా దైవసంపత్తి మిన్న అన్న భావనతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. పౌర్ణమి హిందూ సమాజంలోఎ ఒక ప్రత్యేకమైన పర్వదినమని, పౌర్ణమి రోజున చంద్రుని నుంచి అమృత కిరణాలు ప్రసరింపునని, ఆ రోజున మనం సంకల్పించుకున్న సంకల్పాలు వేల రెట్ల ఫలితాలను ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటించడంతో మానసిక ప్రశాతంత లభిస్తుందని, ఈ విషయాన్ని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, ఉపాధ్యక్షులు బడుగు సావిత్రి, బడుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజుచారి, ఆర్థిక కార్యదర్శి గంజి మార్కండేయ, సభ్యులు బొప్పాయి సింహాచలం, పోలోజు వెంకటాచారి, కాసోజు గిరిధరాచారి, కోనం వినోద, గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, దార హరికుమార్, పోలోజు కృష్ణాచారి, గట్టు రవిగుప్తా, గోశిక స్వామి తదితరులన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడిపూజ

*చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం పెద్దిరెడ్డి గోపాల్ గురుస్వామి 18వ శబరి మాల యాత్రలో భాగంగా బొబ్బిళ్ల మురళి గురస్వామి ఆధ్వర యంలో మహాపడిపూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అయ్యప్ప దీక్షా పాటలతో భక్తుల నృత్యాలతో కాలనీ పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎగులుబెల్లి అనిల్, గుత్తికొండ సుదీర్, ఆలయ అర్చకులు ఓంకార్‌శాస్త్రి, లక్కారం గురుస్వాములు గుండెబోయిన ఆంజనేయులు, వెంకటేశం, సుక్క సుదర్శన్, నాగరాజు, రాజురెడ్డి, దయాకర్‌ఎరడ్డి, సామ్రాట్, బొంగు బాబు, రాజేష్, అప్పాజి శ్రీను, గోశిక రాజేందర్, పందుల స్వామి, మునుకుంట్ల రమేష్, పోలోదాసు నాగేష్ తదితరులున్నారు.



## అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం పబ్బు కుమార్-పద్మల కుమారుడు పబ్బు వంశీ గౌడ్-బవానీ, ప్రత్యూష, విహాన్‌గౌడ్, అవని, అద్వానీ, కోడెం రావ ఖలు-రాధ దంపతులు వారి కుటుంబ సభ్యులు కోడెం శ్రీకాంత్-యామిని, సాయికుమార్, అఖిలలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## ఆర్డిఓ కార్యాలయం ముందు వినూత్న రీతిలో ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితుల ధర్నా

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో 2013 భూ సేకరణ చట్టంకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను నిండ ముంచుతుందని, భే షరతుగా బహిరంగ మార్కెట్‌లో భూ విలువలకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండలం, మున్సిపాలిటీకి చెందిన రైతులు, హెచ్‌ఎండిఏ వెంచర్‌లో ప్లాట్లు కోల్పోతున్న బాదితులు సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు వినూత్న రీతిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని, ఔటర్‌కు 40 కిలో మీటర్ల దూరంలో భూ సేకరణ జరుగుతుందని చెప్పి నేడు బడా పారిశ్రామికవేత్తలకు తలొగ్గి కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడం



సరికాదన్నారు. ఈ ప్రాంత రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమకు న్యాయం చేయాలని నిరసన తెలుపుతూ కార్యాలయం ముందు భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దబ్బేటి రాములు, మారుపాక లింగం, బోరెం ప్రకాష్‌రెడ్డి, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం యాదవ్, జాల శ్రీశైలం, జాల జంగయ్య, మైసయ్య, జాల నరసింహా, గుండెబోయిన వేణు, దశరథ తదితరులున్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

*తుంగతుర్తి. డిసెంబర్16. ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు తడకమల్ల రవికుమార్ తన సొంత ఖర్చులతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్.తునికి సాయిలు. కొండగడుపుల నాగయ్య.గునిగంటి సంతోష్. గొప్పగాని శ్రీను. బొజ్జ సాయికిరణ్. గోపగాని వెంకన్న. బొంకూరి మధు.ఉప్పుల నాగమల్లు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల సమయ పాలన పాటించకపోవడం పట్ల మున్సిపల్

*చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు సమయ పాలన పాటించకపోవడం పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా చౌటుప్పల్ సిహెచ్‌సిలో వైద్యుల మధ్య విభేదాలతో వైద్యం సరిగ్గా అందక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఉదయం 9 గంటలకు ఆస ్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఏ ఒక్క వైద్యులు కూడా సమయపాలన పాటించకపోవడం గమనార్హం. ఈ విషయంపై ఆగ్రహించిన మున్సిపల్ చైర్మన్ పద్దతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిత్యం వందలాది మంది వైద్యం కోసం వస్తున్న ఆస్పత్రిలో వైద్యులు సమయ పాలన పాటించకపోవడం ఏమిటని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో వైద్యులు రాజకీయం చేయరాదని, వైద్యం అందించాలన్నారు. వైద్యుల పరితీరును ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధింత మంత్రి ద్వారా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతోపాటు మున్సిపల్ కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, కుక్కల నర్సింహా తదితరులున్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**అడ్డగూడూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

అడ్డగూడూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ హయాంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కార్యక్రమంలో అనంతరం బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేంద్రనాథ్, మాజీ ఎంపిపి అంజయ్య, నాయకులు చలపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంటోనీ, సైదులు, బాబుమహాజన్, జగన్, ఎలంధర్, సోమరాములు, నవీన్ కుమార్, ఇమ్మానియేల్, కుమారస్వామి, నర్సిరెడ్డి, మహేందర్, కిరణ్ భాస్కర్ రెడ్డి పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## చిన్న రావులపల్లి లో అయ్యప్ప 18వ మహా పడిపూజ

**బీబీనగర్ డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కొమిరె శ్రీకాంత్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, బండారు ఆగమయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, తంతరపల్లి అంజయ్య గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్, కడెంసాయిలు, పల్ల శ్రీనివాస్ రెడ్డి, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, మీసాల నర్సింహ్మా, ఎరసాని రమేష్, చంద్రయ్య, వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రబీలో విడతలవారీగా సాగర్ ఎడమ కాలువ సాగునీటి విడుదల

### - ఆరుతడి పంటలు వేసుకోవాలి
### - సాగర్ ఎస్ఈ శ్రీధర్‌రావు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

రబీలో సాగర్ ఎడమ కాలువ కింద సాగు చేస్తున్న రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇచ్చి సేద్యం చేయాలని సాగర్ ఎస్ఈ శ్రీధర్‌రావు సోమవారం తెలిపా రు. సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల విషయంలో నీటి పారుదల ఉన్నతాధికారులు నీటి విడుదల షెడ్యూల్‌ను నిర్ణయించారని తెలిపారు. రైతులకు ఇబ్బంది లే కుండా నీటి వృధా కాకుండా ఈనెల 15నుంచి ఏప్రిల్ 14 (2025) వరకు రబీకి వేసవి కాలం పంటకు నీరు అందించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డిసె ంబర్ 15 నుంచి జనవరి 11 (2025)వరకు 27 రోజులు నీటి విడుదల చేస్తారని తెలిపారు. జనవరి 12నుంచి 18 వరకు నీటి విడుదల ఉండదని తెలిపారు. అ నంతరం జనవరి 19 నుండి 28 వరకు మరో 9రోజులు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత జనవరి 29 నుంచి ఫిబ్రవరి 4 వరకు 6 రోజులు నీటి విడుదల నిలిపివేయడం జరుగుతుందన్నారు. తిరిగి ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు నీటి విడుదల చేస్తా మని తెలిపారు. ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు నీటి సరఫరా ఉండదన్నారు. తిరిగి ఫిబ్రవరి 22 నుంచి మార్చి 3 వరకు 9రోజులు మరోసారి నీటి విడుదల చేస్తామన్నారు. మార్చి 21నుంచి 27 వరకు నీటి వి డుదల నిలుపుదల తిరిగి 28 మార్చి నుంచి ఏప్రిల్ 6 వరకు సాగు నీరు అందిస్తామన్నారు. ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 13వరకు నీటి నిలుపుదల ఉంటుందన్నారు. చివరగా ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 23 వరకు మరో 9రోజులు రైతుల పంటలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. కావున రైతులు నీటి విడుదల షెడ్యూల్ కు అనుగుణంగా ఆరుతడి పంటలు వేసుకొని పంటలు పండించుకోవాలని ఆయన కోరారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - సిఐ జి.చరమందరాజు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. సోమవారం సిఎం ట్రోఫీ క్రీడల్లో భాగంగా బేస్‌బాల్ జిల్లా స్థాయి ఎంపిక క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారాలంటే తప్పనిసరిగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటిశారీరక వ్యాయామం ఉన్న ఆటలు ఖచ్చితంగా నేర్చుకొని ఆడాలన్నారు. క్రీడాస్ఫూర్తితో ఓడినా, గెలిచినా మరింత ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రో. కబడ్డీ, ఐపిఎల్ వంటి క్రీడల్లో పాల్గొనే విధంగా సాధన చేసి రాణించాలని కోరారు. క్రీడల్లో పాల్గొన్నందుకు బహుమతులే కాకుండా వీటి ద్వారా వచ్చే సర్టిఫికెట్లతో విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, డివైఎస్‌వో రామచంద్రం, ఎంఈవోలు సైదానాయ క్, ఛత్రునాయక్, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ఎస్‌టిఎఫ్ జిల్లా సెక్రటరీ ఆజాంబాబా, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వజ్ఞ, జనార్ధన్‌రెడ్డి, కె.సునీల్‌కుమార్, హుస్సేన్, అంబేద్కర్, సుభద్ర, ఉస్మాన్ షేక్ పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం అందించిన గోలి నరేందర్ రెడ్డి

**బీబీనగర్ డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పొట్ట యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు.




సోమవారం మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి యాదగిరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యులు పొట్ట అంజి, పాశం మహిపాల్, కట్ట వినోద్, పాశం రమేష్, పొట్ట అంజయ్య, పొట్ట బాలయ్య, ఒగ్గు నాగరాజు, అనిల్ వినయ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన అన్ని వర్గాల పేదలకు పక్కా ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తామని మాజీ



టిపిసిసి జాయింట్ సె క్రటరీ ఎండి.అజీజ్‌పాషా అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల నమోదు యాప్ సర్వే చేస్తున్న తీరును పరిశీలించి మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇండ్లు ఇప్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5లక్షలు ఉచిత రుణం అందిస్తుందన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఫణిగిరి గట్టు వద్ద సింగిల్ బెడ్‌రూం ఇండ్లు మోడల్ కాలనీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అర్హులను ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంజిరాల సైదులు, ఎస్‌కె.మోయిన్, నర్సమ్మ, కరీమా, కళమ్మ, ఉమ, ఆనంద్, సై దా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దవూర, డిసెంబరు 16 ప్రభాతవార్త:**

బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏనేమీదిగూడెం గ్రామానికి చెందిన ఎరుకల గోపయ్య(55), కొమ్మగోని మల్లయ్య ఇద్దరు టీవీఎస్ బండిపై పెద్దవూర వస్తుండగా పెద్దవూర వైపు నుండి కొండమల్లేపల్లి వెళ్లుతున్న పశువులతో వెళ్లుతున్న బొలేరో వాహనం నెంబర్ టీఎస్ 29టీబీ1900 కలదు. గోపయ్య టీవీఎస్ వాహనంను ఢీకొట్టడంతో ఎరుకల గోపయ య్, మల్లయ్యకు తీవ్రగాయాలైయ్యాయి. వారిని చికిత్స నిమత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో గోపయ్య చనిపోయాడు. బొలేరో వాహనం డ్రైవర్ సాయికుమార్ చిలుకూరు గ్రామం సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తి అని తెలిపారు. మృతుడు గోపయ్యకు ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం కలరు. మృతుని భార య్ పున్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ముగ్గు చూపాలి కలెక్టర్ హనుమంతు రావు

### ఘనంగా ప్రారంభం అయిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యకి విద్యతోపాటు మానసిక, శారీరక దృఢత్వాన్నిపెంపొందించాలన్న లక్ష్యం తో ప్రభుత్వం సీఎం కప్ 2024 పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటిల్లో భాగంగా సోమవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల (సి ఓ ఈ) స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, డిసీపీ ఎం. రాజేష్ చంద్ర, సీఎం కప్ జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. చేసిమున్సిపల్ చైర్మన్ కుంభంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈఓ శోభ రాణి, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ తో కలిసి ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్, డిజిపి మాట్లాడుతూ.. మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో రాష్ట్ర స్థాయి కి వెళ్లి సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. జిల్లాలో క్రీడకారులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి... కావలిసిన మౌలిక వసతులను కల్పిస్తూ.. స్టేడియం ను వివిధ క్రీడలకు అనుగుణంగా తీర్చిద్దిద్దా మ్మన్నారు. అలాగే ప్రతి కార్యక్రమం లో క్రీడలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నామని, గెలుపు, ఓటమిల గూర్చి ఆలోచం చకుండా.. ప్రతీ పోటీలో పాల్గొనాలని.. అదే మొదటి విజయ మన్నారు. విద్యార్థిని, విద్యార్థులు, యువకులు 1100మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంజెడ్పి సీఈవో శోభారాణి, గ్రంధాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తే, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన క్రీడల అధికారి ధనంజనేయులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## కలెక్టర్ హనుమంతు రావు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

మెనూ ప్రకారం, నాణ్యత ప్రమాణాలను పాటించని అధికారులకు చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల



హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని హనుమాన్ వాడలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజనం లో కొత్త మెనూ పాటించక పోవడం, విద్యార్థులకి పెట్టే గుడ్లు సరిగా లేకపోవడం, విద్యార్థుల చేత పనిచేయించడం, పెరుగు కు బదులుగా మజ్జిగ పెట్టిన తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డైనింగ్ హాల్ లో కొత్త మెనూ బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులపై నిర్లక్ష్యం వహించిన టేక్కేర్ రమేష్ ను సస్పెండ్ చేశారు. ప్రిన్సిపాల్ కు షోకాజు నోటీసు నోటీసు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కూడా సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలి

### ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి.

### ఇంటింటి కుటుంబ సర్వే కి సహకరించిన అధికారుల అందరికీ ధన్యవాదములు.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...

**సూర్యాపేట డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

సిఎం ప్రజావాణి, ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 79 ఫిర్యాదులు అందాయి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా తాసిల్దార్ లకు భూములకు సంబంధించిన 22 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలాధికారులు మండలాలలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుదారుడి దరఖాస్తు పరిష్కరించ లెకపోతే దానికి గల కారణాలను వెంటనే దరఖాస్తుదారునికి తెలియజేయాలని, వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను తప్పక పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే సమిష్టిగా అధికారులందరూ కృషిచేసి విజయవంతం చేసినందుకు కలెక్టర్ స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు వెంటనే స్పందించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కూడా సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి వి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ ఎల్ కిషన్, డియమైన హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డి టి డి ఓ శంకర్, డిడబ్ల్యుఓ నరసింహారావు, డీఎవో భాస్కర్ రెడ్డి, డి ఎం డబ్ల్యు ఓ జగదీష్ రెడ్డి ఎసిడి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత బిసి అభివృద్ధి అధికారి అనసూయ ఎల్ డి ఎం బాపూజీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్లచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్బంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బి ళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత ్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా ల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా ధనుర్మాస ఉత్సవములు

**మేళ్లచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం 30 రోజులపాటు జరగనున్న ధనుర్మాస ఉత్సవములు అంగ రంగ వైభవంగా జరిగాయి. గణపతిస్వామివారికి, సకల దేవతల నిలయమైన గోమాతకు విశేష పూజలు, అర్చనలు నిర్వహించి పుణ్యాహావచనం, రక్షాబంధనం, కంకణధారణ, తదుపరి అఖండ దీపారాధన వెలిగించి శాస్రోక్తంగా దీప ప్రార్దనలు, శ్రీవెంకటేశ్వ రస్వామివారికి, అమ్మవార్లకు సహస్రనామ అర్చనలు, పుష్పాభిషేకములు, హారతులు, మొద టి పాశురం పఠనం, పారాయణం, గోదాదేవి, లక్ష్మిదేవి, పార్వతిదేవి, భూనీళదేవి అమ్మవార్లకు అష్టోత్తర కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సే వలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సి ంహాచార్యులు, రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక శ్రీరామమందిరంలో ధనుర్మాస ఉత్స వాలు అత్యం త ఘనంగా జరిగాయి. నక్కా కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, భక్తులు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వములు వైభవంగా జరిగాయి. నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భక్తులు పాల్గొన్నారు. రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోద ండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వములు ఘనంగా జరిగాయి. వేదాంతం వరప్రసాదాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్ర మూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, భక్తులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364